జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


ఆత్మకూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆనం వెంకట రమణా రెడ్డి, వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి





# జనాలకు జగన్ 'ధరా'ఘాతం!

- సామాన్యులకు నిత్యం కూర'గాయాలు'
- కరెంటు షాకులతో ఖజానా నింపేసుకున్న వైసీపీ సర్కారు
- 9 సార్లు జనాలకు జగన్ కరెంటుషాకులు
- టీడీపీ హయాంలోనే తక్కువ ధరలు
- బాబు హయాంతో పోలిస్తే జగన్ జమానా రేట్లే అత్యధికం
- వైసీపీ పాలనలో వందశాతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు
- ఉప్పు, పప్పు, నూనె, కూరగాయలు, పెట్రోలు, డీజీల్ ధరలు పదింతలు
- అన్ని రాష్ట్రాలు పెట్రో ధరలు తగ్గించినా పట్టించుకోని జగన్ సర్కార్
- గూబగుయ్యిమంటున్న ఇసుక, బియ్యం, పప్పు, ఇంటిపన్నులు
- చెత్తపన్ను వేసిన ఏకైక సీఎం జగన్ అని మహిళల మండిపాటు
- పేద, మధ్య తరగతికి కరెంటు షాకులు
- ఒక్కో ఇంటికి సగటున వెయ్యి నుంచి రెండువేల కరెంటు బిల్లు
- చంద్రబాబు హయాంలో కరెంటు బిల్లు 350 రూపాయలే
- ఐదేళ్ల బాబు పాలనలో పెరగని బస్సు చార్జీలు
- జగన్ జమానాలో నాలుగుసార్లు పెంచిన వైనంపై సామాన్యుల ఆగ్రహం
- టీడీపీ హయాంలోనే ధరలు తక్కువని గుర్తు చేస్తున్న మహిళలు
- జగన్‌కు కనిపించని జనా'ధర'ణ

(మార్తి సుబ్రహ్మణ్యం)

'జగనన్న నే రుగా అక్కచెల్లెమ్మల అకౌంట్లకు డబ్బులేస్తున్నాడు. కాబట్టి వైసీపీకి మహిళల ఓట్లు గంగగుత్తగా పడటం ఖాయం'
' డబ్బులు తీసుకున్న కృతజ్ఞతతో మహిళలు జగనన్నకే ఓట్లు వేస్తారు'
' గతంలో ఏ ప్రభుత్వం ఇట్లా నేరుగా మహిళల అకౌంట్లకు డబ్బులు వేసింది చెప్పండి? అందుకే ఎవరు ఓట్లు వేసినా వేయకపోయినా, జగనన్నకు మహిళల ఓట్లు దండిగా పడతాయి'

– ఇవీ వైసీపీ వర్గాలతోపాటు, ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న ఆ పార్టీ ప్రాయోజిత యూట్యూబ్–సోషల్‌మీడియా 'జనరలిస్టు'ల సూత్రీకరణకు ఇదొక ప్రాతిపదిక. వారికే కాదు బయట నుంచి చూసే వారికి సైతం.. 'అవును నిజమే కదా' అనిపించే ఒక కోణం. కానీ అది ఒక కోణమే. మరి రెండో కోణంలో 'ఒక చేత్తో ఇచ్చి రెండో చేతితో గిచ్చే' దోపిడీ విధానమేనన్న విషయం, మహిళా లోకానికి చాలా ఆలస్యంగా అర్ధమవుతోంది. అది కూడా.. కూటమి నేతలు ఆ దోపిడీ ఎలా అన్నది, అరటిపండు వలిచి పెటినట్లు వివరించడం వల్ల! ఆ ప్రకారంగా ఇప్పటి జగన్

మిగతా.. 2లో



- ప్రజలకు ఏం చేస్తాడో చెప్పలేక జగన్ చేతులెత్తేశారు.
- కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్...వైసీపీ మేనిఫెస్టే ఫట్
- మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్న జగన్... మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ఎందుకు నెరవేర్చలేదు?
- మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానన్నావ్... ఇప్పుడెందుకు అడుగుతున్నావ్.?
- నేను అభివృద్ధికి బ్రాండ్... జగన్ నేరాలు, ఘోరాలకు బ్రాండ్
- బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామను కున్నాడు.... ప్రజల హేళనతో తీసేశాడు
- అధికారంలోకి వచ్చాక హెూంగార్డులు, అంగన్వాడీలు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తాం.
- ఆత్మకూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

# రాష్ట్రంలో దొంగలు పడ్డారు

**ఆత్మకూరు,మహానాడు:** రాష్ట్రంలో దొంగలు పడ్డారని...అందరం కలిసి కాపాడు కుందామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఏం చేస్తాడో చెప్పలేక జగన్మోహన్ రెడ్డి చేతులెత్తేశాడని అన్నారు. నెల్లూరు జిల్లా, ఆత్మకూరులో శనివారం ప్రజాగళం సభలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."అత్యంత కీలకమైన ఎన్నికలు మన భవిష్యత్ ను మార్చబోతున్నాయి. ఇప్పటి వరకు 54 సభల్లో పాల్గొన్నాను. ప్రతి సభలోను రాతి యుగం పోయి స్వర్ణయుగం రావాలని ప్రజలు కోరుకుంటు న్నారు. కూటమి వస్తే అభివృద్ధి జగన్ వస్తే అరాచకం. ఐదేళ్లు ప్రజలు ప్రశాంతంగా లేరు. జీవితాలన్ని తారుమారయ్యాయి. సైకో జగన్, ఏ2 విజయ్ సాయి రెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల తప్ప మరెవ్వరూ బాగుపడలేదు.

మన మేనిఫెస్టో సూపర్ సిక్స్. ఇంత కంటే నేను చెయ్యలేనని జగన్ చేతులెత్తేశాడు. ఒక నాయకుడికి దక్షత ఉండాలి, సంపద సృష్టించాలి దానిని ప్రజలకు పంచాలి. కాని జగన్ రెడ్డి తెలుగు జాతికి ద్రోహం చేసిన వ్యక్తి. యువతకు ఉద్యోగాలు వచ్చాయా? జాబ్ క్యాలండర్ వచ్చిందా? డీఎస్సీ, పెట్టాడా? పరిశ్రమలు వచ్చాయా? కాని జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి.

### చంద్రబాబు అంటే అభివృద్ధికి... జగన్ అంటే ఘోరాలకు బ్రాండ్

చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. అభివృద్ధి చేసి చూపించాను. అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి ఆదాయం. వాటితో సంక్షేమం చేయవచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థలో రహస్యం. కాని జగన్ ఎక్కడ చదువుకున్నాడో తెలియదు.

మిగతా.. 2లో


N Chandrababu Naidu @n... · 48m
మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీత అన్నావు..

వాటిల్లో ఏ ఒక్కదాని మీదన్నా నీకు గౌరవం ఉంటే... 2019 వైసీపీ మేనిఫెస్టోలో చెప్పినట్టు రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేసి ఉండేవాడివి.

మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతా అన్న నువ్వు...

ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని 2024 మేనిఫెస్టోని...
Show more

## మద్య నిషేధం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతావు జగన్ రెడ్డి..?

- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**మంగళగిరి,మహానాడు:** మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీత అన్నావు.. వాటిల్లో ఏ ఒక్కదాని మీదన్నా నీకు గౌరవం ఉంటే... 2019 వైసీపీ మేనిఫెస్టోలో చెప్పినట్టు రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేసి ఉండేవాడివి. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతా అన్న నువ్వు... ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని 2024 మేనిఫెస్టోని విడుదల చేసి, ఓట్లు అడుగుతున్నావు?



- 'కట్టు' జారిపోయిందే..
- 13 రోజులుగా జగన్ తలపై బ్యాండేడ్
- ఒకసారి చిన్నగా, మరోసారి పెద్ద సైజులో దర్శనం
- పోలింగ్ దాకా ఉంటుందని సోషల్‌మీడియాలో వెటకారం
- బ్యాండేడ్ వేస్తే గాలి ఎలా వస్తుందన్న డాక్టరు చెల్లి సునీత
- చివరాఖరకు తలపై కట్టు తీసేసిన జగన్
- ఒక్క గీత కూడా కనిపించని వైచిత్రి
- వైద్యశాస్త్రంలో అద్భుతమంటూ వ్యంగ్యాస్త్రాలు
- ఎట్టకేలకు ముగిసిన కని'కట్టు' పర్వం

# జగన్ కని'కట్టు'

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఇట్స్ గాన్.. పోయిందే! ఇది ఏళ్ల క్రితం టీవీలో ప్రజాదరణ పొందిన యాడ్. ఇప్పుడు వైసీపీ అధినేత–ఏపీ సీఎం జగన్ తలకు తగిలిందంటున్న రాయి దెబ్బ అనేక మలుపు తిరిగి, సోషల్‌మీడియాలో వెటకారాలకు కేంద్రమయింది. దానికి కారణం... దెబ్బ తగిలిన తొలి రోజు చిన్నసైజు ప్లాస్టర్ వేసుకున్న జగన్, ఆ తర్వాత పెద్ద సైజు పట్టీతో దర్శనమివ్వడమే. అటు ఆయనకు తగిలిన రాయి కిందపడి.. మళ్లీ దానంతట అదే పైకి లేచి, పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ తలకూ తగిలిందన్న ఫొటోలొచ్చాయి.

వెల్లంపల్లి తొలిరోజు ప్రెస్‌మీట్‌లో మాట్లాడినప్పుడు, ఆయన తల మామూలుగానే కనిపించింది. కానీ ఆయన కూడా తర్వాత కూడా పెద్ద కట్టుతో దర్శనమిచ్చారు, అయితే నామినేషన్ రోజు వెల్లంపల్లికి తగిలిన దెబ్బ ఒకవైపయితే..

మిగతా.. 2లో

## అది మ్యానిఫెస్టో కాదు... జగన్ రాజీనామా లేఖ!

- ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత లోకేష్



4లో

## నవరత్నాల పాలన

- మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది ఈ 58 నెలల్లోనే



3లో

## వృద్ధులకు ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వాల్సిందే

- సీఎస్ బ్లాక్ ముందు కూటమి నేతల ధర్నా



3లో

## పాత సీసాలో పాత సారా జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో

- నరసాపురం ఎంపీ, ఉండి టిడిపి అభ్యర్థి రఘురామకృష్ణంరాజు



6లో

## అభివృద్ధి చేయలేనని చేతులెత్తేసిన జగన్ రెడ్డి

- అవ్వాతాతాలకు, అమ్మఒడి తల్లులకు షాక్
- వైసీపీ మేని ఫెస్టోపై టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ నేత జీవిరెడ్డి



3లో

### మేనిఫెస్టోతో మోసగిస్తున్న వైసీపీని సాగనంపాలి

తరువాయి 8లో

### రైల్వే జోన్ ఆలస్యానికి జగన్ రెడ్డి కారణం

తరువాయి 5లో

### పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం

తరువాయి 5లో

### తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటాం

తరువాయి 4లో

### ప్రభుత్వ ఉద్యోగి అవినీతి రాజ్య వ్యతిరేక నేరమే

తరువాయి 6లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024

# జనాలకు జగన్ 'ధరా'ఘాతం!

(మొదటిపేజీ తరువాయి..)

జమానాతో పోలిస్తే, అప్పటి చంద్రబాబు సర్కారు వందరెట్లు మేలన్న భావన, మహిళలలో స్థిరపడిపోయింది. కారణం గత ఐదేళ్ల–అంతకుముందు బాబు పాలనను చూసిన అనుభవం! అదేమిటో–ఎలాగో ఓసారి చూద్దాం.

జగన్ సర్కారులో మహిళల అకౌంట్లకు నేరుగా డబ్బులు వేస్తున్నారన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. ఒక్కో కుటుంబానికి 75 వేల నుంచి లక్ష రూపాయలు, లబ్ధిచేకూరుతోందన్న ప్రచారం కూడా తారాస్థాయిలో లేకపోలేదు. కాబట్టి ఆ కృతజ్ఞతతో మహిళలు వైసీపీకి ఓట్లు వేస్తారన్న అంచనా కనిపిస్తోంది. అది సహజమే. అటు మహిళలు కూడా తమకు డబ్బులిచ్చి మేళ్లు చేస్తున్న జగనన్న పట్ల, కృతజ్ఞతగా ఉంటారన్న భావన కూడా ఉంది. అదీ నిజమే. అయితే.. ఇదంతా కొద్దినెలల క్రితం వరకూ మాత్రమే. అంటే తమకు అమ్మఒడి ఇచ్చి, అదే చేత్తో 'నాన్నతడి' పేరుతో జేబుగుల్ల చేస్తున్నారని తెలియనంతవరకే! గుప్పిట విప్పనంతవరకే రహస్యం కదా?

ఇప్పుడు మహిళలు జగనన్న సర్కారు తమకు ఎంత ఇచ్చి, ఆ పేరుతో ఎంత దోపిడీ చేస్తుంది? చంద్రబాబు హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎంత ఉంటే, జగన్ జమానాలో అవి ఎన్ని రెట్లు పెరిగాయి? కరెంటు చార్జీలు ఎన్నిసార్లు పెంచారు? బస్సు చార్జీలు ఎంత పెంచారు? ఇవన్నీ లెక్కవేసుకుంటే.. చంద్రబాబు హయాంలో కంటే కొన్ని ధరలు పది నుంచి ఎనభైశాతానికి పెరిగినట్లు మహిళలకు అర్ధమయింది. ఇక చెత్తపన్ను వంటి బాదుడు సరేసరి. ఆ ప్రకారంగా జగన్ కంటే చంద్రబాబు పాలన.. వందరెట్లు మేలన్న నిర్ణయానికి మహిళాలోకం వచ్చేసిన ట్లు కనిపిస్తోంది. అంటే జగనన్న ఇచ్చేది గోరంత. కొట్టేసేది కొండంత అని తెలుసుకున్నారన్నమాట.

అంటే.. ఉదాహరణకు వాహనమిత్ర పేరుతో 10 వేలు ఇచ్చి.. అదే చేత్తో పెట్రోల్–డీజిల్ ధరలు పెంచారు. ఇక పోలీసు చలాన్లు, మద్యం ధరలు, గ్రీన్‌టాక్సు పెంచడం ద్వారా.. ఏడాదికి లక్ష రూపాయలు ఇంకో చేత్తో గుంజేస్తున్నారన్న మాట. నిజానికి ఇది జాగ్రత్తగా పరిశీలిస్తేగానీ అర్ధం కాదు. కానీ చూసేవారికి వాహనమిత్ర పేరుతో ఆటోడ్రైవర్లకు 10 వేలు ఇస్తున్నారన్న ప్రచారమే కనిపిస్తుంది. తమకు పదివేలు ఇచ్చి.. లక్ష రూపాయలు పిండుతున్నారన్న విషయం వారికి జ్ఞానోదయం అయ్యేసరికి,

| X.జగన్ పాలనలో కుటుంబంపై పెరిగిన భారం (సంవత్సరానికి) | | | |
|---|---|---|---|
| అంశం | 2018 | 2022 | భారం |
| నిత్యావసర వస్తువుల ధరలు(30%+) | 3000★12 =36,000 | 48,000 | 12,000 |
| పెట్రోల్/డీజిల్ | 2000★12=24,000 | 36,000 | 12,000 |
| మద్యం (2 క్వార్టర్లు) | 3600★12=43,200/21,600 | 9000★12= 108000 | 32,400/64800 |
| విద్యుత్ ఛార్జీలు | 300★12 =3,600 | 500★12=6000 | 2,400 |
| అప్పుల భారం | 1.86/5/140=26,428 | 3.64/2.5/140=1,04,000 | 77,572 |
| | | | |
| రద్దు చేసిన పథకాలతో నష్టం | | | |
| సున్నా వడ్డీ, గృహ నిర్మాణ సహాయం, అన్నదాత సుఖీభవ, పండుగ కానుకలు, పెళ్లి కానుక, సైకిళ్లు, చంద్రన్న బీమా, విదేశీ విద్య, కోచింగ్ సంటర్స్, కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, హైదరాబాద్ లోని ఉమ్మడి ఆస్తులు, మొదలైన 46 పథకాలు | రూ.లక్ష–రూ.2లక్షల ప్రయోజనం | అమ్మఒడి =14,000<br>చేయూత =18,750<br>వృత్తి సహాయం 10,000<br>మొత్తం =42,750 | |

మళ్లీ ఎన్నికలు కూడా వచ్చేశాయి. ఇది జగన్ పరోక్ష బాదుడికి ఒక ఉదాహరణ మాత్రమే.

చంద్రబాబు–జగన్ హయాంలో కొన్ని నిత్యావసర వస్తువుల ధరల తేడా పరిశీలిస్తే.. మహిళల అభిప్రాయం నిజమేననిపించక మానదు. బాబు హయాంలో వంద రూపాయలున్న ఒక వస్తువు, జగన్ జమానాలో 300 రూపాయలకు పెరిగిందన్నమాట.

నిత్యావసరాల కోసం రూ.2000 ఖర్చు చేస్తే.. ప్రస్తుతం రూ.3500 – రూ.5000 వేలు ఖర్చవుతోంది.

వంట గ్యాస్ 2018లో రూ.750 ఉంటే ప్రస్తుతం రూ.1200 అయింది.

కూరగాయలు గతంలో నెలకు రూ.500 సరిపోతే ఇప్పుడు రూ.1000 సరిపోవడం లేదు.

పాలు అప్పట్లో లీటర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.80 అయ్యాయి.

25 కిలోల బియ్యం అప్పట్లో రూ.1000 ఉంటే ఇప్పుడు రూ.1400కు పెరిగాయి.

పెట్రోల్ లీటర్ రూ.76 నుండి రూ.112కి, డీజిల్ రూ.68 నుండి రూ.100 పెంచారు.

రూ.500 ఉండే కరెంటు బిల్ రూ.2000 అయింది.

ఆర్టీసీలో మినిమం టికెట్ రూ.5 ఉంటే ప్రస్తుతం రూ.10 చేశారు.

ఈ లెక్కన గతంలో నెలకు సగటున అన్ని ఖర్చులూ రూ.5–6వేలు అయితే.. ఇప్పుడు రూ. 10వేలకు చేరింది.

ఇలా సామాన్య కుటుంబంపై సగటున నెలకు రూ.10 వేలు అదనపు భారం మోపారు.

### ఈ ప్రశ్నకు బదులేదీ?

- అప్పట్లో పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ 32 శాతం ఉంటే ప్రస్తుతం 35 శాతానికి పెంచింది జగన్ రెడ్డి కాదా?
- గ్యాస్‌పై 14 శాతం ఉన్న వ్యాట్ 24 శాతానికి పెంచిన ఘనత జగన్ రెడ్డిది కాదా?
- కిలో కందిపప్పుపై రూ. 27 పెంపు, కిలో పంచదార పై ఏకంగా రూ.14 పెంచింది జగన్ రెడ్డి కాదా?
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాదాపు 9 సార్లు ఛార్జీలు పెంచారు.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క యూనిట్ విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేయలేదు.
- కానీ, రూ.64 వేల కోట్ల విద్యుత్ భారాలు సామాన్యులపై మోపారు.
- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ పెంచి పేదల జేబులు గుల్ల చేస్తున్నారు.
- ఎక్సైజ్ డ్యూటీ (రూ.7) తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోగా, దేశంలోని 23 రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాయి.
- పెట్రోల్ డీజిల్ ధరలు కూడా తగ్గాయి. ఏపీలో మాత్రం రూపాయి కూడా తగ్గించలేదు.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్ పై ఉండే వ్యాట్ ను 14.5 శాతం నుండి 24.5 శాతానికి పెంచి గ్యాస్ పై వంట అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించారు.
- మద్యం..........రూ.60 క్వార్టర్ రూ.180కి అమ్మకం.
- విద్యుత్..........9 సార్లు ఛార్జీల పెంపు
- ఆర్టీసీ ఛార్జీలు...అడ్డగోలుగా పెంపు రూ.2000 కోట్ల భారం
- ఇసుక......ట్రాక్టర్ రూ.5వేలు, లారీ రూ.50వేలు చేశారు.
- సిమెంటు........రూ.320 నుండి రూ.420కి పెంచారు.
- ఫైబర్ నెట్.......రూ.150 నుండి రూ.350 చేశారు
- వృత్తిపన్ను(రూ.1,250 నుండి రూ.2000కు), జర్నలిస్టులకు రూ.2400తో (రూ.161 కోట్లు)
- వాహన రిజిస్ట్రేషన్ ఛార్జీలు డబుల్ చేయడం ద్వారా రూ.400 కోట్లు
- వాహన జరిమానాలు (రూ.750 నుండి రూ.40వేల మధ్య)

### జుట్టు పన్ను ఒక్కటే మిగిలింది: ఎమ్మెల్సీ అనురాధ



"అప్పట్లో ఔరంగజేబు జుట్టుపై పన్ను వేశారని చరిత్రలో చదివాం. కానీ జగన్ పాలనలో అది ఒక్కటి తప్ప అన్ని బాదుళ్లూ బాదారు. ఆ ఒక్క పుణ్యం కూడా క ట్టుకుంటే జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు. మహిళలు మళ్లీ జగన్‌కు ఓటు వేస్తే ఈసారి జుట్టుపైనా పన్ను వేస్తారు. జగన్‌రెడ్డి హయాంలో వందశాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా కూడా, మహిళలు వైసీపీకి ఓట్లు వేస్తారని వాదించే మూరు?లకు బాబు–జగన్ పాలనలోని రేట్లే ఉదాహరణ" అని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు.

# జగన్ కని'కట్టు'

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన కట్టు మాత్రం ఇంకోవైపు ఉండటంతో సోషల్ మీడియాలో వ్యంగ్యాస్త్రాలు పేలాయి. ఇప్పుడు లేటెస్టుగా ఆయన తల కూడా కట్టు లేకుండా ఫ్రీగా కనిపిస్తోంది. అది వేరే విషయం.

కానీ జగన్‌కు తగిలిన దెబ్బ చాలా ప్రమాదం. పైగా ఆయనను హత్య చేసేందుకు విసిరిన రాయి అన్నది పోలీసుల ఆరోపణ. దానితో ఆయన దాదాపు 13 రోజుల పాటు తలపై పెద్దసైజు పట్టీతో బహిరంగసభల్లో కనిపించారు. దానిపైనా సోషల్‌మీడియాలో నెటిజన్లు ఆడుకున్నారు. అదివేరే విషయం.

అదే సమయంలో డాక్టర్ చెల్లెమ్మ సునీత కూడా.. జగనన్న తలపై పట్టీ తీసేస్తే , తలకు గాలి తగిలి గాయం మానిపోతుంది. గవర్నమెంట్ డాక్టర్లు ఆయనకు ఎందుకు ఆ సలహా ఇవ్వలేదో అర్దం కావడం లేదని వ్యాఖ్యానించారు. నిజానికి కార్డియాలజిస్టు, న్యూరాలజిస్టు, ఆంకాలజిస్టు, చివరాఖరకు గైన కాలజిస్టులు కలసి మూడు కుట్లు వేసిన జగన్ కట్టు, ఎంతకూ తగ్గకపోవడం జగనన్న అభిమానులను ఆందోళన పరిచింది.

అటు టీడీపీ సైతం.. "పోలింగ్ వరకూ జగన్ తలపై పట్టీ తీసేలా లేవు. అప్పటికి ఆ సైజు ఇంకా పెరిగినా ఆశ్చర్యం లేదు. గర్భిణులకు కూడా వారంలో కుట్లు తీస్తారు. జగన్ డ్రామాలు చూడలేక ఛస్తున్నాం. ఇక ఈ డ్రామాలు ఆపితే మంచిది" అని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు.

సీన్ కట్ చేస్తే.. జగన్ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేశారు.

ఆ సందర్భంలో ఆయన తలపై కట్టు కనిపించలేదు. అదే ఆశ్చర్యం. ఇంకా చెప్పాలంటే వైద్యచరిత్రలో అదో అద్భుతం. ఎందుకంటే.. 13 రోజులు పట్టీతో ఉన్న జగనన్న నుదురు, మేనిఫెస్టో విడుదల చేసినప్పుడు ఒక్క చిన్న గీత కూడా కనిపించకుండా నున్నగా ఉండటమే. సహజంగా హత్యచేసేందుకు విసిరిన రాయి, చాలా ప్రమాదకరంగా ఉండాలి. ఒక లీటరు రక్తమయినా పోయిండాలి. దానితో ఆయన కనీసం వారం రోజులు విశ్రాంతి తీసుకోవాలి. కానీ అలాంటిదేమీ జరగలేదు. వైద్యచరిత్రనే తిరగరాసిన జగనన్న, అప్పుడే ప్రచారానికి వెళ్లారు. అదే అద్భుతం!

కానీ ఇప్పుడు మేనిఫెస్టో విడుదల రోజు.. జగనన్న తలపై ఒక చిన్న గీత కూడా లేకపోవడం చూస్తే, వైద్య శాస్త్రంలో ఒక అద్భుతం జరిగినట్లేనన్నది నెటిజన్ల ఉవాచ. ఏతావాతా.. గొడ్డలి పోయి రాయి వచ్చే ధాం ధాం కథ సుఖాంతమయింది.



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకుల కళాశాలల్లో చదివి ఇంటర్మీడియట్‌లో స్టేట్ టాప్ మార్కులు సాధించిన విద్యార్థినిలను కేసీఆర్ ఈ సందర్భంగా అభినందించారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో..కొడంగల్ కేజీబీవీ లో చదివి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అనూష తదితరులున్నారు.



పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి సుజనా చౌదరికి మద్దతుగా వెస్ట్ నియోజక వర్గంలోని పార్టీ కార్యాలయంలో ప్రసంగిస్తున్న యం. ఆర్.పి.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ప్రసంగిస్తున్న దృశ్యం

# రాష్ట్రంలో దొంగలు పడ్డారు

(మొదటిపేజీ తరువాయి..)

నేరాలు, ఘోరాలు చేయడంలో పీహెచ్ డీ చేశారు. మన ఆస్థులపై జగన్ బొమ్మ ఎలా వేసుకుంటారు. మీ పొలంలోను ఆయనే బొమ్మ. ప్రజల భూములన్ని కంప్యూటరైజ్డ్ చేస్తామంటున్నారు.

పట్టాదారు పుస్తకం, అడంగల్ ఉండదు. కాని వాటి కీ మాత్రం జగన్ దగ్గర ఉంటుంది. మీ ఆస్థికి భద్రత కావాలా లేదా? బ్రిటిష్ కాలం నుంచి ఆస్థి అనేది హక్కు. కాని నేడు రికార్డులు మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. ఒంటిమిట్టలో పేద రైతుకు 4 ఎకరాలు ఉన్నాయి.వాటిని అమ్మి అప్పులు తీర్చుకుందామని అనుకుంటే కాగితాలు ఆయన పేరు లేదు. ఊరూరా తిరిగినా పని కాకపోవడంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తరువాత ఆయన కుటుంబం కూడా ఆత్మహత్య చేసుకుంది. రాష్ట్రంలో అరాచకం జరుగుతుంది, చిన్న పిల్లలతో గంజాయి అమ్మిస్తున్నారని ఢిల్లీలో శ్రీ లక్ష్మి అనే మహిళ బొటన వేలు కట్ చేసుకుంది.

జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మన తల మనమే నరుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఆనం రాంనారాయణ రెడ్డి అభివృద్ధి చేసి నిరూపించిన వ్యక్తి. మళ్లీ ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి. వేం రెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవాభావంతో పని చేసే వ్యక్తి. సంపాదించిన డబ్బులు ప్రజలకు ఖర్చు చేసే వ్యక్తి. ఆయనకు వ్యతిరేకంగా పోటీ చేసిన వ్యక్తి మనకు అవసరమా? ప్రభాకర్ రెడ్డికి ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి.

### సోమశిల ఆప్రాన్ ప్రమాదంలో పడ్డా పట్టించుకోలేదు

ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చాయా? జగన్ ఉంటే నీళ్లు వస్తాయా? సోమశిల ప్రాజెక్టు 36 నుంచి 78 టీఎంసీలకు పెంచిన వ్యక్తి ఎన్టీఆర్. కండలేరు ప్రాజెక్టు కట్టి ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా దాదాపు 146 టీఎంసీలతో పెన్నా డెల్టాతో సుస్థిరం చేసిన పార్టీ టీడీపీ. తెలుగు గంగ నీళ్లు చెన్నైకి వెళ్లే ముందు సోమశిలకు రావాలి కందలేరు నిండిన తరువాతే చెన్నైకి తీసుకుపోవాలని ఎన్టీఆర్ చొరవ చూపించారు. శ్రీశైలం నుంచి 45 టీఎంసీలు నీళ్లు తీసుకువచ్చాను. ఎప్రాన్ ప్రాజెక్టుకు రూ.95 కోట్లు ఖర్చు అవుతుంది. రేపు వరదలకు ఆ ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏంటి పరిస్థితి. వ్యవసాయ శాఖా మంత్రి గనుల మీద ఉన్న శ్రద్ధ సేధ్యం మీద లేదు.

కాల్వలు పూడిపోయాయి. నీళ్లు పోయే పరిస్థితి. చివరి భూములకు నీళ్లు రావడం లేదు. కరోనాలో అందరూ లాక్ డౌన్ లో ఉంటే రైతన్న సేద్యం చేసి దేశానికి అన్నం పెట్టాడు. అలాంటి పరిస్థితిలో 860 కేజీల పుట్టికి 160 కేజీలు ధాన్యం మంత్రి దోచుకున్నారు. రైతు భరోసాను రూ.12,500 హామీనిచ్చి దానిని రూ.7,500 కి తగ్గించారు. కాని మనం రూ.20వేలు అన్నదాతకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. సబ్సిడీలో యంత్రాలు, పనిముట్లు ఇస్తాం. ఆధునీకరణలో డ్రోన్స్ వచ్చాయి. వ్యవసాయంలో ముందుకు పోతుంది. కాని జగన్ వ్యవసాయాన్ని రాతియుగానికి తీసుకువచ్చారు. నేడు జగన్ మేనిఫెస్టోలో రైతుల గురించి ఏమీ చెప్పలేదు. సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తాం. ప్రతి ఎకారాకు నీళ్లు ఇస్తాం.

### మేనిఫెస్టోపై మాట తప్పాడు

జగన్ మాట తప్పాడు, మడమ తిప్పాడు. మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్నాడు. 99.05 శాతం హామీలు చేశానని చెప్పాడు. కాని ప్రజల ఆదాయం పెరగలేదు. ఖర్చు పెరిగాయి. మద్యపాన నిషేధం హామీ ఏమయ్యింది. నాడు క్వార్టర్ బాటిల్ రూ.60 ఉంటే నేడు రూ.200 పెరిగింది. రూ.140 ఎవరి జోబులోకి పోతున్నాయి? ఎవరి ప్యాలస్ కి పోతున్నాయి? మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓటు



అడుగుతానన్నావా?

కానీ నేడు మళ్లీ సిగ్గు లేకుండా ఓటు అడుగుతున్నారు. ఆడపడుచుల మంగళ సూత్రాలు తెంచేస్తున్నారు, మద్యం తాగే వాళ్ల ప్రాణాలను హరిస్తున్నారు. గులకరాయి డ్రామాతో ఎన్నికల నాటికి బ్యాడేండ్ తియ్యొద్దని అనుకున్నాడు. నేడు అందరూ బ్యాండేజ్ పెట్టడంతో అది తీసేశాడు. కాని జగన్ గాయం కనపడిందా? బాబాయ్ ని గొడ్డలితో లేపేసి నారా సుర రక్త చరిత్ర అంటారు. నేను కనపడని గులకరాయి దాడి చేయించానంటారు. కోడికత్తితో డ్రామాలాడతారా? నేనే దానితో ఆయనను గుచ్చానంటారు. ఈ డ్రామాలరాయుడిని ఏం చేద్దాం?

### ప్రజల నెత్తిన రూ.14 లక్షల కోట్ల అప్పులు

ఒక సీనియర్ నాయకుడిగా హెచ్చరిస్తున్నాను. నేను హైదరాబాద్ ను మహానగరంగా రూపకల్పన చేశాను. ఆ తరువాత అలాంటి నగరాన్ని కట్టాలి జాతి రుణం తీర్చుకోవాలనుకున్నాను. అందుకే అమరావతి కట్టాలనుకున్నాను. నేడు జగన్ సర్వనాశనం చేశారు. రూ.14లక్షల కోట్ల అప్పు చేసి ఒక్కొక్కరిపై రూ.8 లక్షల భారం వేశారు. నిత్యవసరం ధరలు, పెట్రోల్ డీజిల్, కరెంట్ చార్జీలు, చెత్త మీద పన్ను, పన్నుల భారం పెంచారు. ఇచ్చింది రూ.10 దోచింది రూ.100 జగన్ దోపిడీ చేసింది రూ.1000.



అమ్మ ఒడిని నాన్న బుడ్డిగా మార్చారు. కరెంట్ ఛార్జీలు తగ్గిస్తానని 10 సార్లు పెంచారు. సీపీఎస్ వారంలో రద్దు చేస్తానని మోసం చేశారు. ల్యాండ్, ఇసుక, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం కుంభకోణాలు జరుగుతున్నాయి. నేను ఏం తప్పు చేయకపోయినా అరెస్ట్ చేశారు. అంటే ప్రశ్నిస్తే దాడులు, అరెస్ట్ చేస్తారా? జగన్ కి నాకు శత్రుత్వం ఏంటి? వైఎస్, నేను ఒకప్పుడు మిత్రులం, రాజకీయంగా రెండు పార్టీల్లో పోరాడాం. వ్యక్తిగతంగా ఎప్పుడు పోలేదు. కాని ఇప్పుడు టీడీపీ అంటే పథకాలు కట్ చేసి భూములు లాక్కునే పరిస్థితికి దిగజార్చారు. నార్త్ కొరియాలో నవ్వినా, ఏడ్చినా, పండగ చేసుకున్నా కిమ్ కొడతాడు. అలాగే ఏపీలో జగన్ ఉన్నాడు.

### సూపర్-6 దెబ్బకు వెలవెలబోతున్న నవరత్నాలు

మళ్లీ బాధుడు లేని రాష్ట్రం రావాలంటే కూటమి రావాలి. గంజాయి, జేబ్రాండ్స్ పోవాలంటే కూటమి రావాలి. యువత మేలుకో, ఉద్యోగాలు రావాలంటే కూటమి రావాలి. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేది బాధ్యత నాది. మెగా డీఎస్సీమీదే మొదటి సంతకం. నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. సంపద లేదు, నా వల్ల కాదని జగన్ అంటున్నారు. ఐదేళ్లల్లో నేనేం చేస్తానో చేసి చూపించి చరిత్ర తిరగరాసే బాధ్యత మాది. సమయం 12 రోజులే ఉంది. సైకిల్ ఎక్కి జనసేన, బీజేపీ జెండాలు పట్టుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి.

హెూంగార్డులకు న్యాయం చేస్తాం. ఇంటి వద్దనే ఫించన్ ఇస్తాం. సూపర్ సిక్స్ దెబ్బకి జగన్ నవరత్నాలు వెలవెల పోతున్నాయి. జగన్ ను చూస్తే పరిశ్రమలు పారిపోతున్నాయి. మహిళలకు నాలుగు కార్యక్రమాలు ఇస్తున్నాం. ప్రతి ఒక్క మహిళకు రూ.1,500 ఇస్తాం, అందరికి ఇస్తాం. రూ.15వేలు తల్లికి వందనం ఇస్తాం. నలుగురుంటే అందరికి ఇచ్చి చదివిస్తాను. చంద్రన్నే మా డ్రైవర్ అని మహిళలందరికి చెప్పండి. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. చేపలు పట్టడం నేర్పించి మీ ఆస్తులను పెంచుతాను. ఎలా సంపాదించాలో మార్గం చూపిస్తాను. కుల గణనే కాదు స్కిల్ గణన చేపిస్తాం. ఎవరెవరికి ఏ ఏ స్కిల్ ఉన్నాయో చూసి నేర్పిస్తాం.


### ఎస్టీ మహిళను అవమానించారు

మున్సిపల్ ఛైర్మన్ వెంకట రమణ పార్టీ మారితే అవమాన పరిచారు. నెత్తిన రూ.1 పెడితే 5 పైసలు కూడా అమ్మదని యానాది మహిళను కించపరిచేలా మాట్లాడారు. కాని జగన్ రెడ్డి నెత్తిన రూ.1 పెడితే ఎవరైనా దుర్మార్గుడిని కొంటారా? మీ నాన్నే నిన్నే చూసి భయపడే బెంగుళూరు పంపారు. నీ తల్లికే నువ్వు అన్నం పెట్టని వాడు దేశాన్ని ఉద్ధరిస్తాడా?. ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పేరుకే కాని అసలు వెంటేశ్వరరెడ్డికి పెత్తనం. కాంట్రాక్ట్, ఇసుక, ఎర్రచందనం, లేఅవుట్స్ దోపిడీ చేస్తున్నారు. పెన్నానదిని దోచేస్తున్నారు.

ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో సొంతంగా కాంప్లెక్స్ లు కట్టుకుంటారు. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తి చేస్తాం. సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వలకు లైనింగ్ పనులు చేయాలి. పరిశ్రమలు రావాలి. 4 లైన్ల రోడ్ కావాలి. 1,025 టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలి. ట్రామా కేర్ సెంటర్ 250 పడకల ఆసుపత్రిని కట్టాలి. ఆత్మకూరు అభివృద్ధి బాధ్యత మాది. జగన్ నొక్కే బటన్ మన ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, చిన్న పిల్లలు కూడా నొక్కుతారు. కానీ ప్రజలు నొక్కే బటన్ మీ జీవితాలను మార్చేస్తుంది. ఆనం వెంకట రమణ రెడ్డి, వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించే బాధ్యత మీదే. రూ.500, రూ.1000, క్వార్టర్ బాటిల్, బిర్యానీలకు కక్కుర్తి పడితే మన పిల్లల జీవితం మారిపోతుంది. కొమ్మ లక్ష్మణ నాయుడు, బొలినేని కృష్ణయ్య, విజయరామి రెడ్డి అందరూ పని చేస్తున్నారు. ధనుంజయ్ కూడా పార్టీలో చేరారు. మున్సిపాలిటీ నిధులు ఇస్తాం. పూర్వవైభవం తీసుకువస్తాను." అని చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 28, ఏప్రిల్ 2024






# నవరత్నాల పాలన

- **మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చిందీ ఈ 58 నెలల్లోనే**
- **వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో- 2024ను క్యాంపు కార్యాలయంలో విడుదల చేసిన ముఖ్యమంత్రి వైయస్.జగన్**

**విజయవాడ,మహానాడు:**

మేనిఫెస్టో అంటే ఎంత పవిత్రమైన గ్రంథమో, దానికి ఉండాల్సినంత ప్రాధాన్యత ఎప్పుడు వచ్చింది అంటే.. ఈ ఐదేళ్లలో ఈ 58 నెలల కాలంలోనే అని చెప్పడానికి చాలా గర్వ పడుతున్నాను. కానీ మొట్టమొదటిసారిగా ఒక మేని ఫెస్టోను, ఒక బైబిల్‌గా.... ఒక ఖురాన్‌గా, ఒక భగవద్గీతగా భావిస్తూ.. దీన్ని ఇంప్లిమెంట్ చేసిన పరిస్థితులు, దీన్ని ఇంప్లిమెంట్ చేసిన విధానం బహుశా దేశ చరిత్రలోనే ఈ 58 నెలల అన్నది చిరస్థాయిగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

మొట్టమొదటి సంవత్సరంలో ఏ 85 శాతమో 86 శాతమో లేక 88శాతమో టిక్ చేస్తే, చివరి ఏడాదికి వచ్చేసరికి 99శాతం పైచిలుకు మేనిఫెస్టోను అమలు చేసి మనం ప్రజల చేతుల్లో ఇచ్చిన పరిస్థితి.

నవరత్నాల పాలనకు అర్థం చెబుతూ 58 నెలల కాలంలోనే, రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు, డీబీటీగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాలోకి నేరుగా వెళ్లాయి. అవి నేరుగా వారి చేతికే అందడం. ఇదొక హిస్టరీ. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు ఈ మాదిరిగా నాకు చెల్లెమ్మలకు దేవుడి దయతో, మంచి చేయగలిగాము.

.నాకు 2014లో అధికారం రాలేకపోయినప్పటికీ చరిత్రలో చరిత్ర హీనుడిగా మిగిలిపోకుండా చేయగలిగేవి మాత్రమే చెప్పి, చేసి చూపించి, మళ్లీ ప్రజల దగ్గరికి ఈరోజు చరిత్రలో ఒక హీరోగా ఈరోజు ప్రజల దగ్గరికి వెళుతున్నాను. ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఈ మధ్య తేడా గమనించండి.

టీడీపీ 2014లో ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన ముఖ్యమైన అంశాల్లో.. రైతుల రుణమాఫీ పై మొదటి సంతకం చేస్తాను అన్నారు. రూ.87,612 కోట్ల రూపాయల రుణమాఫీ అయిందా? ప్రతి సిద్ధం సభలోనే ఈ ప్రశ్నను నేను అడుగుతున్నాను.

ఈరోజు ఈ మాటలన్నీ కూడా నేను చెబుతూ ఒకటే ఒక విషయం చెబుతున్నాను. చేయలేకపోతే చేయలేను అని చెబుతాడు తప్ప జగన్ ఎప్పుడూ అబద్ధాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించే, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా, పెట్టకపోయినా జగన్ వేసినన్ని అడుగులు బహుశా రాష్ట్ర చరిత్రలో ఎవరూ వేయలేదు. మేనిఫెస్టోలో పెట్టనవి కూడా చాలా చేశాం. చాలా జరిగాయి ఈ 58 నెలల కాలంలో.

ఇప్పుడు కాపు నేస్తం ఉంది మేనిఫెస్టోలో లేదు. పిల్లలకు ట్యాబ్స్ ఉన్నాయి. మేనిఫెస్టోలో లేదు. ఈబీసీ నేస్తం ఉంది. మేనిఫెస్టోలో లేదు. ఇటువంటివి అనేకం. ఆరోగ్యశ్రీ రూ.25 లక్షలకు పెంచడం, పిల్లలకు విద్యా కానుక, గోరుముద్ద మేనిఫెస్టోలో లేవు. ఇటువంటివి అనేకం. 31 లక్షల ఇళ్ల పట్టాలు మేనిఫెస్టోలో లేవు. అనేకం చేశాం. ప్రతి ఒక్కరికీ కూడా నేను ఈ సందర్భంగా మనవి చేసేది ఒక్కటే.


ఈరోజు ఉన్న పరిస్థితుల దష్ట్యా ఏ మేరకు చేయగలుగు తామో, ఆ మేరకు నేను చెప్పగలుగుతా. అబద్ధాలతో చంద్రబాబుతో నేను పోటీ పడదల్చుకోలేదు. ఎందుకంటే అది అబద్ధాలు అని తెలిసినప్పుడు ఆ అబద్ధాలతో పోటీ పడటం ధర్మం కాదు కాబట్టి. చేయగలిగినవి మాత్రమే జగన్ చెబుతాడు. అవకాశం, వెసులుబాటు ఏ మాత్రం ఉన్నా కూడా ఇంకొక మాట కూడా మళ్లీ మళ్లీ చెబుతున్నాను.

# వైసీపీ మేనిఫెస్టోని ప్రజలు నమ్మరు

- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ**

**మంగళగిరి,మహానాడు:**

వైసీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా, పారిశ్రామిక వృద్ధి, మెరుగైన మౌలిక వసతుల, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. పాత పథకాలనే కొనసాగిస్తూ ప్రజలని మరొక్కసారి హామీలతో మోసం చేయాలన్న ప్రయత్నం కనిపిస్తోంది. దేశంలో బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక, మౌలిక వసతుల కల్ప నకు ప్రాధాన్యత ఇవ్వడంతో పెరిగిన ఆర్థిక వ్యవస్థతో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమం అందించింది. రాష్ట్రంలో కూడా 2014-19 మధ్య ప్రజలు అందుకున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు చూసారు.



2019-24 మధ్య వైసీపీ అవినీతి, అరాచక పాలనను చూసారు. 2019 ఇచ్చిన హామీలను వైసీపీ నెరవేర్చలేక పోయింది. ప్రజలు మళ్ళీ కూటమికి మద్దతు తెలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం.

# అభివృద్ధి చేయలేనని చేతులెత్తేసిన జగన్ రెడ్డి

- **కొత్త సీసాలో పాత సారాలా వైసీపీ మేని ఫెస్టో**
- **చేయగలిగినవే చెబుతున్నామంటూ చేతగాని మాటలు**
- **అవ్వాతాతాలకు, అమ్మఒడి తల్లులకు షాక్**
- **ఉద్యోగాలు, ఉపాధి, సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి, పరిశ్రమలు, ప్రత్యేక హెూదా ఊసెత్తని వైసీపీ**
- **వైసీపీ మేని ఫెస్టో పై టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ నేత జీవిరెడ్డి**

**మంగళగిరి,మహానాడు:**

వైసీపీ మేని ఫెస్టో చూస్తే అభివృద్ధి చేయడం చేతగాదని జగన్ రెడ్డి చేతులెత్తేసినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. జగన్ రెడ్డి మేని ఫెస్టో కొత్త సీసాలో పాత సారాలా ఉంది. అని టీడీపీ నేతలు ఎమ్మెల్సీ అశోక్ బాబు, జీవీరెడ్డిలు అన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ...

మేనిఫెస్టో పేరుతో జగన్ రెడ్డి మరోసారి జనాన్ని మోసం చేస్తున్నాడు. 2019 అంకెను - 2024గా మర్చి చేయగలిగినవే చెబుతానంటూ చేతకాని మాటలు మాట్లాడుతున్నాడు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల ముందు జగన్ మేనిఫెస్టో తేలిపోయింది. అవ్వాతాతలకు జగన్ రెడ్డి మేని ఫెస్టోతోనే షాక్ ఇచ్చాడు. మరో నాలుగేళ్లపాటు నెలకు రూ.3000 మాత్రమే ఇస్తానంటూ చెబుతున్నాడు. 2028లో 250 మాత్రమే పెంచుతానన్నాడు. మరోవైపు అధికారం వచ్చిన వెంటనే అవ్వాతాతలకు చంద్రబాబు రూ.4000 వేలు ఇస్తానని భరోసా ఇచ్చారు.

2019లో మద్య పాన నిషేదం చేస్తే గాని ఓటు అడగనని చెప్పిన జగన్ రెడ్డి 2024 మేని ఫెస్టోలో మద్యపాన నిషేధం గురించి అసలు ఊసెత్తలేదు. నాడు 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హెూదా సాధిస్తామని డంబాలు పలికిన జగన్ రెడ్డి నేడు వైసీనీ మేని ఫెస్టోలో ప్రత్యేక హెూదా మాటే పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన ఒక్క సవంత్సరంలో పోలవరాన్ని పూర్తి చేస్తానన్న జగన్ రెడ్డి దాన్ని పూట్లోకి తోసి ఈ మేని ఫెస్టోలో అసలు పోలవరం గురించి ప్రకటించలేదు.

ఉద్యోగ ఉపాధి కల్పనపై కాకి లెక్కలు చెబుతూ.. రాష్ట్రంలో అందరికీ మంచి జరిగిందంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. కాపు నేస్తం నగదు జమ చేయకుండానే పెంపు అంటూ కాపులు మోసం చేస్తున్నాడు. సామాజిక భద్రత పేరుతో జిమ్మిక్కులు చేస్తూ.. 2019 మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేశానంటూ గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ రెడ్డి మేనిఫెస్టోను చూసి వైసీపీ శ్రేణులే తీట్టుకునే పరిస్థితి వచ్చింది.

జీవిరెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడున్న రాష్ట్ర బడ్జెట్ రూ.2.20 లక్షల కోట్లు కాగా.. రానున్న ఐదేళ్లలో రూ.4 లక్షల కోట్లకు పెరిగే అవకాశం ఉంది. అయినా పాత హామీలను కొనసాగిస్తామని చెప్పడం సిగ్గు చేటు. ఇంతే ఇస్తామని మేని ఫెస్టోలో చెప్పడం చూస్తే చేతకాక జగన్ రెడ్డి చేతులెత్తేశాడని పూర్తిగా అర్థం అవుతుంది.

2014 -2019లో జగన్ రెడ్డి రైతులకు ఇచ్చింది 37,500 మాత్రమే. అది టీడీపీ హయాంలో యావరేజ్‌గా ఒక్క రైతుకు



రూ. 75 వేల వరకు రుణమాఫి చేయడం జరిగింది. అదే 2019 బడ్జెట్ తీసుకుంటే లక్ష వరకు రుణమాఫి జరిగినట్లే. రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచు తామన్నారు. అది కూడా కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి. టీడీపీ మేనిఫెస్టోలో అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి రూ.20 వేలు హామీ ఇవ్వడం జరిగింది.

వైసీని మేని ఫెస్టో పవిత్ర గ్రంథం అని చెప్పి పదే పదే అబద్ధాలు చెబుతూ.. ఆ పవిత్ర బైబిల్, ఖురాన్, భగవ్ గీత గ్రంథాల్ని అపవిత్రం చేశాడు. మద్యనిషేదం చేసి ఓట్లు అడుగ ుతానన్న హామీపై మాట తప్పాడు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తానన్న హామీపై మడమ తిప్పాడు. ఇసుక, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీని గాలికొదిలేశాడు. 25 లక్షల ఇళ్ళు నిర్మిస్తానని పేదలను వంచించాడు.

అంగన్వాడీ, ఆశా, హెూంగార్డుల జీతాలు తెలంగాణా కన్నా రూ.1000 అదనంగా పెంచుతానని మోసగించాడు. మెగా డీఎస్సీపై మాట తప్పాడు. అధికారంలోకి వచ్చిన నెలకే సీపీయస్ రద్దు అన్నాడు. ఐదేళ్ల అధికారం పూర్తి అయినా చేయలేదు. ఇలా 85% హామీల అమలుపై మాట తప్పి మడమ తిప్పి పైగా 99% పైగా అమలు చేశానని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి మేని ఫెస్టోనే చెబుతుంది జగన్ రెడ్డికి ఓటమి ఖాయం అయ్యిందని

టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే. జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే. రూ.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధిని చంద్రబాబు ప్రభుత్వం నాడు కల్పించింది. టీడీపీ ప్రభుత్వంలో 10 వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు నిర్మించించారు. ఈ విధంగా అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిలో చంద్రబాబు ప్రభుత్వం జగన్ కన్నా ఎంతో ఎక్కువ చేసిందనేది నిజం. జనాలను మోసం చేస్తున్న జగన్ కు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి.

# వృద్ధులకు ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వాల్సిందే

- **సీఎస్ బ్లాక్ ముందు కూటమి నేతల ధర్నా**
- **ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలిసిన కూటమి ముఖ్య నేతలు**
- **తొలుత 1వ తేదీనే వృద్ధులకు ఇళ్ల వద్దనే పెన్షన్ ఇవ్వాలి**
- **సీఎం మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు**

**విజయవాడ,మహానాడు:**

వృద్ధులకు ఇళ్లవద్దనే పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్డీయే కూటమి నేతలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి బ్లాక్ ఎదుట మెరుపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ ... కూటమి కలిసి ఛీఫ్ సెక్రటరిని కలిశాము. గత నెలలో మార్చి చివరి వారంలో వైసీపీ నాయకుల కాంట్రాక్టులు, ఎమ్మెల్యేలు, మంత్రులు సంబం ధించిన బిల్లులు 13 వేల కోట్లు ఇచ్చేశారు. ఖజానా ఖాళీ చేశారు. ఏప్రిల్ 1,2,3 తేది సాయంత్రం వరకు సచివాలయాల వద్దకు, పెన్షన్లు ఇచ్చే అధికారుల వద్దకు గానీ డబ్బు చేరలేదు. దీంతో దాదాపు 33 మంది పెన్షన్ దారులు చనిపోయారు.

వైసీపీ శవ రాజకీయాలు చేస్తోంది. ఒక మంత్రి చని పోయిన వృద్ధురాలి శవాన్ని బయటికి తెచ్చి గలభ సృష్టించాలని జోగి రమేష్ ప్రయత్నించాడు. అటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదు. ఈనెల 29, 30 కల్లా పెన్షన్ డబ్బులు ఇచ్చేవారు వారి వద్దకు మ్యాపింగ్ చేసి పంపాలి. మే 1వ తేది ఆరు గంటలకల్లా విలేజ్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు నాలుగు లక్షల మంది ఉన్నారు. ఒక్కొక్క ఉద్యోగి 20 మంది చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి ఇవ్వాలి. ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వాలి. ఛీఫ్ సెక్రటరి జవహర్ రెడ్డి దురుద్దేశ పూర్వకంగా ఈ ప్రభుత్వానికి, వైసీపీకి లబ్ధి చేకూర్చాలని ఆ పార్టీకి కొమ్ము కాస్తున్నారు.

ప్లాన్ చేసుకోకుండా, ఆలోచిస్తాం, చూస్తాం, మాట్లాడుతాం అంటున్నారే తప్ప మానవతా ధృక్పథంతో సీఈసీ ఇచ్చిన ఆదేశాల్ని పాటించకుండా కాలయాపన చేస్తున్నారు. గతంలో జరిగిన దురదుష్ట సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఒకవేళ అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఛీఫ్ సెక్రటరి జవహర్ రెడ్డి సీబీఐ ఈడీ కేసులో సహ నిందితుడిగా ఉన్న సెర్ప్ సీఈఓ మురళీధర్ రెడ్డి లు బాధ్యత వహించాలి.

జిల్లా కలెక్టర్లు బాధ్యతగా తీసుకోవాలి. ఉండే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఛీఫ్ సెక్రటరికి గట్టిగా చెప్పి ఎట్టి పరిస్థితుల్లో కూడా డోర్ టు డోర్ పింఛన్ల పంపిణీ జరగాలి.



చంద్రబాబుకూడా సీఈసీకి ఈ నెల 24 వ తేదిన లేఖ రాశారు. 26 వ తేది రాత్రి ఛీఫ్ సెక్రటరీకి ఆదేశాలొచ్చాయి. వచ్చినప్పటికీ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. మరిన్ని మరణాలు సంభవించాలని చూస్తున్నారు. మీ దుర్మార్గపు ఆలోచనలను పక్కన పెట్టాలి. మే 1న 6 గంటలకల్లా పింఛన్లు బట్వాడా జరగాలని డిమాండ్ చేస్తున్నాం.

టీడీపీ పొలిట్ బ్యూరో వర్ల రామయ్య మాట్లాడుతూ ... రాష్ట్రంలో గత ఐదేళ్లుగా రాక్షస పరిపాలన సాగుతోంది. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వచ్చినప్పటికి కూడా ఇంకా అదే రాక్షస పాలన కొనసాగుతోంది. టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నాయకులం కలిసి అనుమతితో ఛీఫ్ సెక్రటరి వద్దకొచ్చాం. 1వ తేదీనే రాష్ట్రంలోని వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలి. గతంలో మీ పొరపాటు, నిర్లక్ష్యం, అలక్ష్యం, తొంతరపాటుతనంవల్ల మీ దురుద్దేశంవల్ల, మీ దుర్మార్గపు ఆలోచనల వల్ల 33 మంది చనిపోయారు. ఈసారి అలా జరగడానికి వీల్లేదు. అటువంటి అన్యాయం జరగటానికి వీల్లేదు. ఒక్క ప్రాణం కూడా పోవడానికి వీల్లేదు. డోర్ టు డోర్ మీరు పంపిణీ చేయాలి. ఇంతకు ముందు ఎలా పంపిణీ చేశారో ఆ విధంగానే పంపిణీ చేయాలి.

సిబ్బంది లేరనడం దుర్మార్గం. బోలెడుమంది సిబ్బంది ఉన్నారు. టీచర్స్ ఉన్నారు. సెర్ప్‌లు ఉన్నారు. అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. వీరందరిచే పనులు చేయించాలి. సారా కొట్ల



వద్ద ఉపాధ్యాయుల్ని కాపలా పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం మీది. ఆ ఉపాధ్యాయుల్ని పెన్షన్ల పంపిణీకి ఉపయోగించరా? అని అడితితే ఆయన తెల్లముఖం వేశారు. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నవారి లిస్టు ఇచ్చాం. ఆ లిస్టు ప్రకారం డోర్ టు డోర్ మీరు పంపిణీ చేయాలి. ఎలక్షన్ కమిషన్ కూడా మీకు ఉత్తర్వులు ఇచ్చింది. ఒక్క పెన్షన్ దారుడు కూడా ఇబ్బంది పడటానికి వీల్లేదు.

ఎటువంటి ఇబ్బంది పడకుండా ఎప్పుడు జరిగే రీతిలోనే పెన్షన్ల పంపిణీ చేయమని కోరుచున్నాం. ఎలక్షన్ కమిషన్ ఆదేశించిన రీతిలో పెన్షన్లు ఇవ్వాలి. ఆయన కర్ర విరగకుండా, పాము చావకుండా చాలాసేపు మమ్మల్ని కన్విన్స్ చేస్తున్నాడు. ఎలక్షన్ కమిషన్ కు మేం చెప్పుకుంటామంటున్నారు. ఒక్క పెన్షన్ దారుడు కూడా ఇబ్బందిపడకూడదు. ఆయన వినే స్థితిలో లేరు. ఏదో ఇన్ఫ్లోయన్స్ కి గురైనట్లుగా ఆయన ముఖ కవళికలు మాకు కనబడుతున్నాయి.

మేం ధర్నా చేస్తుంటే మమ్మల్ని పోలీసులు లాగి అవతల పడేశారు. అయ్యా మీ తల్లి తండ్రులు కూడా పెన్షన్లు తీసుకుంటున్నారు. ఎందుకు ఇబ్బంది అంటుంటే కూడా లెక్క చేయకుండా లాగి ఇక్కడ పడేశారు. రాష్ట్ర ప్రజలు అర్థం చేసు కోవాలి. పెన్షన్ల తరపున పోరాటం చేస్తున్నాం, ఆరాట పడుతున్నాం. ఒక్కరు కూడా ఇబ్బంది పడకూడదు. ఛీఫ్ సెక్రటరి చాలా నిర్లక్ష్యం వహించారు.

**ఒక్క ప్రాణం పోయినా ముఖ్యమంత్రి జగన్, ఛీఫ్ సెక్రటరీలే బాధ్యత వహించాలి : శివశంకర్ (జనసేన)**

ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరికి మేం రెప్రజంటేషన్ ఇచ్చాం. 1వ తేదిన ఇళ్లకు వెళ్లి పనిచేసే వ్యవస్థ ముందు ఉండింది. వాలంటీర్లు లేరనే నెపంతో 33 మంది చావుకు కారణమైంది ఈ ప్రభుత్వం ద్వంద నీతి. సరైన స్టాఫ్ లేదని చెబుతున్నారు. అనేక మంది ఉమెన్ అండ్ చైల్డ్ ఆఫీసర్స్ ఉన్నారు. రెవెన్యూ ఆఫీసర్స్ ఉన్నారు. మండల ప్రజా పరిషత్ ఆఫీసర్స్ ఉన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. వీరందరిని ఉపయోగించి మళ్లీ ఒక్క చావు కూడా పునరావృతం కాకుండా చూడాలి.

**సూర్యనారాయణ రాజు (బీజేపీ)**

ఎన్డీయే పక్షాలైన బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకుల్ని కలిసి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలవటం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా ఏ విధంగా పెన్షన్ ఇస్తున్నారో అదేవిధంగా రేపు 1వ తారీఖు వస్తోంది. అదే విధంగా 1వ తారీఖున పెన్షన్లు ఇవ్వాలి. ప్రభుత్వం ఆలోచిస్తాం, చూస్తామని చెబుతున్నారు. మాకు స్పష్టమైన హామీ కావాలి. ఈ ప్రభుత్వం ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలి. జరగరాని ఏదైనా సంఘటన జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లంక దినకర్, పిల్లి మాణిక్యరావు, మన్నవ సుబ్బారావు, బుచ్చి రాంప్రసాద్, ఏవి రమణ, కోడూరు అఖిల్, పాతర్ల రమేష్,మన్నవ వంశీ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు..

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024

# తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటాం

- కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పునరంకితం అవుతాం
- విజయాలకు పొంగి పోము.. అపజయాలకు కృంగిపోము
- ఇంటి పార్టీ బీఆర్ఎస్.
- తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గులాబీ జెండాను ఎగర వేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, మహానాడుం:
2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టీని కేసీఆర్ ఏర్పాటు చేశారు.. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో అనేక ప్రతికూలతలు ఉన్న తెలంగాణ కోసం పార్టీని ఏర్పాటు చేశాం.. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశం లోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకుఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచింది.
తెలంగాణ ప్రజల సహకారం తోనే తెలంగాణ రాష్ట్రం సాకారం అయింది మా పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేము.. ఆనాడు ఎన్ని రకాల కుట్రలు చేసినా సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి.. తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో వినిపించింది టీఆర్ఎస్.. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్దే అని 2014లో మా పార్టీకి అవకాశం ఇచ్చారు.
తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశాము. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందింది.. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రంలో అద్భుతమైన స్పందన లభించింది.
దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేవు.. అయితే, కేసీఆర్ గారు తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకు పోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంట పట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ భారత రాష్ట్ర సమితి.
భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అందరికీ.. మాకు అందరికి మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. విజయాలకు పొంగి పోము, అపజయాలకు కృంగి పోము.. ఇదే తీరుగా మా ప్రస్థానం సాగింది. భవిష్యత్తు లోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటాం.. తెలంగాణ కంటూ ఒక గొంతు ఉండడం అవసరం.. తెలంగాణ కంటు ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్.
తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయి. తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు ప్రాణాలు అర్పించి, తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాది మంది తెలంగాణ అమర వీరులకు పేరు పేరునా ధన్యవాదాలు.. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటాం.. కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పునరంకితం అవుతాం..

## పెన్షన్‌ను ఇంటి వద్దకే వెళ్ళి
# పంపిణీ చేయకుండా ప్రభుత్వం కుట్ర

- రాష్ట్ర గవర్నర్‌కు ఎన్డీఏ కూటమి నేతలు ఫిర్యాదు
- వాలంటీర్ల పేరుతో 33 మంది వృద్ధులను పొట్టన పెట్టుకున్న జగన్ రెడ్డి ప్రభుత్వం
- ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయాలని సీఎస్ జవహర్ రెడ్డిని అభ్యర్థిస్తే సీఎస్ వ్యవహరించిన తీరు సరైనది కాదు
- ఈసారి ఏ ఒక్క పెన్షన్ దారుడైనా ఇబ్బందులు పడితే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ఎన్డీఏ కూటమి నేతలు

విజయవాడ,మహానాడు:
మార్చి నెల మొదటి నెలలో పెన్షన్ వ్యవహారంలో జరిగిన విపత్తు మరలా పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్ అబ్దుల్ నజీర్ ను కలిసి విన్నవించుకున్న ఎన్డీఏ కూటమి నేతలు. శనివారం విజయవాడ రాజ్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలో తెలుగుదేశం, బీజేపి, జనసేన నేతలు (ఎన్డీఏ కూటమి) రాష్ట్ర గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటే వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసే అవకాశమున్నా జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూరాలనే సీఎస్ జవహార్ రెడ్డి తప్పుడు నిర్ణాయాలు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించకున్న విలేకరుల సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

### వృద్ధుల ఉసురు పోసుకుంటున్న సీఎం జగన్ రెడ్డి, సీఎస్ జవహార్ రెడ్డి : వర్ల రామయ్య

"సీఎం జగన్ రెడ్డి, సీఎస్ జవహార్ రెడ్డిలు కలిసి వృద్ధు లకు ఇవ్వాల్సిన పెన్షన్ విషయంలో కుట్ర పన్నారు. రాజకీయ లబ్ధీ పొందేందుకు కావాలనే వృద్ధులను గ్రామ సచివాల యాలకు రప్పించారు. అలా వృద్ధులు మండుటెండల్లో గ్రామ సచివాల యాలకు వస్తే ఎంతో కొంతమంది మరణిస్తారు, ఆ నేపాన్ని ప్రతి పక్షాలపై మోపి ఎన్నికల లబ్ధీ పొందవచ్చు అనే జగన్నాటకాన్ని జగన్ రెడ్డి పన్నాడు. ఈ కుట్రలో సీఎస్ జవహార్ రెడ్డి భాగమయ్యాడు. ఇకనైనా జగన్ రెడ్డి ఇటువంటి దొంగ నాటకాలు, కుట్రలు, కుతంత్రాలు ఆపాలి. విద్యార్థులకు విద్యను బోధించవల్సిన ఉపాధ్యాయులను సారా దుకాణాల వద్ద కాపలాకు పెట్టారు. కానీ వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేయడానికి మనుషులు లేరంటున్నారు దుర్మార్గపు సీఎస్ జవహార్ రెడ్డి. ఇటువంటి నీతి మాలిన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు. అంగన్వాడి టీచర్లను, ప్రభుత్వ బడుల ఉపాధ్యయులను, సెర్ప్‌లో ఉన్న లక్షాలాది మంది ఉద్యోగులతో పెన్షన్‌ను పంపిణీ చేయవచ్చు. కానీ వైసీపీ ప్రభుత్వం అలా చేయదు. వారికి కావాల్సింది జనం చావు తద్వారా రాజకీయ లబ్ధీ పొందడం. జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధీ చేకూర్చడం కోసం తంటాలు పడుతున్న సీఎస్ జవహార్ రెడ్డి తీరును మేము తప్పుబడుతున్నాం.
పెన్షన్ దారులందరి ఇంటివద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయాలి. పెన్షన్ దారులెవ్వరూ ఇబ్బందుకు పడుకుండా పెన్షన్ పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చింది. దాని ప్రకారమే ఒక్క లబ్ధీదారుడు ఇబ్బంది పడినా ఊరుకునేది లేదు. జగన్ రెడ్డి పన్నిన కుట్రను గవర్నర్‌కు వివరించాం. వృద్ధులు పడుతున్న ఇబ్బందులను గవర్నర్‌కు తెలియజేశాం. ప్రజలందిరికీ నేను మరోసారి వివరిస్తున్నాను. ఇదంతా జగన్ రెడ్డి ఆడుతున్న నాటకం.
వాలంటీర్లు లేకనే వృద్ధులు మరణిస్తున్నారనే దుర్మార్గపు వార్తను ప్రచారం చేయాలని జగన్ రెడ్డి, జవహార్ రెడ్డి కుట్ర పన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే ఎన్డీఏ విజయంతోనే సాధ్యం. ఇప్పుడిస్తున్న రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలు చేసి ఇంటి వద్దకే పంపిణీ చేస్తాము" అని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య హామీ ఇచ్చారు.

### పెన్షన్ దారులను అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధీ చేకూర్చాలని తాపత్రయ పడుతున్న సీఎస్ జవహర్ రెడ్డి

"ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయాలని సీఎస్ జవహార్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించలేదు. వాలంటీర్ల పేరుతో జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధీ చేకూర్చాలని సీఎస్ జవహార్ రెడ్డి తాపత్రయ పడుతున్నట్లు ఆయన మాటల్లోని అర్థమవుతోంది. అందుకే రాష్ట్రానికి రాజ్యాంగ రక్షకుడు గవర్నర్‌కు ప్రభుత్వం



లోపభూయిష్టాలను సవివరంగా వివరించాం. పెన్షన్ వ్యవహారంలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్రను తెలయ జేశాం. ఈ విషయంపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని గవర్నర్ సానుకూలంగా స్పందించారు" అని జనసేన ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు తెలిపారు.

### సీఎం జగన్ రెడ్డికి తొత్తులా వ్యవహరిస్తున్న సీఎస్ జవహార్ రెడ్డి : లంకా దినకర్

ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల 33 మంది వృద్ధులు మరణించారు. ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా కానీ రాజకీయ లబ్ధీ కోసం మాత్రమే వృద్ధులను జగన్ రెడ్డి ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది. ఈ నెల మొదటి వారంలో ప్రభుత్వం సృష్టించిన విపత్తు మరలా మే నెలలో పునరావృతం కాకుండా ఉండాలని ఎన్డీఏ కూటమి నేతలు సీఎస్‌ను విన్నవించుకున్నా, మా అభ్యర్థనను పెడ చెవిన పెట్టారు. జగన్ రెడ్డికి తొత్తులా సీఎస్ జవహార్ రెడ్డి పనిచేస్తున్నారు.
పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్‌ను పంపిణీ చేస్తామని చెప్పడంలో సీఎస్ జవహార్ రెడ్డి విఫలమయ్యాడు. ఇళ్ళ వద్దకే వెళ్ళి పంపిణీ చేస్తారా లేదా అని మేము అడిగితే సీఎస్ నవ్వు నవ్వుతున్నారు. సీఎస్ జవహార్ రెడ్డి ప్రవర్తించిన తీరుకు నిరసనగా మేము ధర్నా చేశాము. రానున్న మే నెలలో నేరుగా ఇళ్ళ వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయాలి. ఎన్నికల్లో లబ్ధీ పొందాలని ఇంకా ఎక్కువ మరణాలను ఈ ప్రభుత్వం ఆసిస్తుందని మాకు భయంగా ఉంది. జగన్ రెడ్డి ఇకనైనా సవ రాజకీయాలు చేయడం ఆపాలి" అని బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ తెలిపారు.
గవర్నర్‌ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, జనసేన ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నారాయణ రాజు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన మంగళగిరి నియెజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, తెదెపా అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, తెదెపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# అది మ్యానిఫెస్టో కాదు...జగన్ రాజీనామా లేఖ!

- ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత లోకేష్

మంగళగిరి,మహానాడు:
ఈరోజు జగన్ ప్రకటించిన ఎన్నికల మ్యనిఫెస్టో చూశాక ఎన్నికలకు ముందే ఆయన రాజీనామా లేఖలా ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... 200 రూపాయల పెన్షన్ ను 2వేలు చేసింది చంద్రబాబునాయుడు, జగన్ అయిదేళ్లలో 500 పెంచుతానని మ్యానిఫెస్టోలో ప్రకటించడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనం.
ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం చేసినట్లు వైసీపీ మ్యానిఫెస్టో స్పష్టం చేస్తోంది. రాబోయే ఎన్నికల్లో వచ్చేది కూటమి ప్రభుత్వమే... అధికారంలోకి వచ్చిన వెంటనే 3వేల పెన్షన్ ను 4వేలకు పెంచుతాం.
పెన్షన్ సొమ్మును వాలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్లకు వెళ్లి అందించే బాధ్యత నాది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

# సుజనాను అత్యధిక మెజారిటీ గెలిపించుకుంటాం..

- మాల మహాసభ తీర్మానం

విజయవాడ,మహానాడు:
విజయవాడ పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని మాల మహాసభ తీర్మానించింది. మాలలు, అణగారిన వర్గాలపై సుజనా చౌదరి చూపుతున్న ఆత్మీయతకు తాము ఆకర్షితులయ్యామని, సుజనాకు మద్దతు ఇవ్వాలని తీర్మానించుకున్నామని మాల మహాసభ ఏపీ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తెలిపారు.
భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో వెంకట్రావు మీడియాతో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా మాలలు అందరూ సుజనాకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మాలలకు ఎన్నో పథకాలు ఇస్తానని చెప్పిన జగన్ అందరినీ మోసం చేశారని, ఆయన వెనుక ఉన్నది



ఫ్యాక్షనిస్టులు, హంతకులే అని దుయ్యబట్టారు. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించిన చందంగా జగన్ మాలలకు అన్యాయం చేశారని వెంకట్రావు విమర్శించారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి నిధులు ఇచ్చి ఒక్క మాలలను మాత్రం నిర్లక్ష్యం చేశారని వెంకట్రావు విమర్శించారు. సుజనాను గెలిపించాలని మాలలకు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు.

# సుజనాకు జై కొట్టిన ఎమ్మార్పీఎస్

విజయవాడ,మహానాడు:
అణగారిన వర్గాలు. ముఖ్యంగా దళితుల కోసం మాట్లాడుతున్న పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పేరుపొగు వెంకటేశ్వరరావు ప్రకటించారు భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వర్గీకరణకు మోదీ అంగీకరించారని, అందుకే ఏపీలో ఎన్డీయే కూటమికి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలుపుతోందని, సుజనాకు తామందరూ మద్దతు ప్రకటిస్తున్నామని వెంకటేశ్వరరావు ప్రకటించారు. సుజనా ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మాల, మాదిగలకు నిధులు ఇవ్వకుండా జగన్



మోసం చేశారని, దళితులను బానిసలుగా చూశారని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్వాయి దాస్, సుబ్బారావు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు కూడా ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# కొండంత అండగా ఉంటా..

- వంద రోజుల్లో ప్రధాన సమస్యల పరిష్కారం
- 22 డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు-ఆన్ లైన్ లో ప్రోగ్రెస్ రిపోర్టులు
- వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- 50వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:
ప్రజలకు కొండంత అండగా ఉంటానని, అందరి కష్టాలు తీరుస్తానని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ప్రతి డివిజన్ లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రోగ్రెస్ రిపోర్టును ఆన్‌లైన్‌లో పెడతామని, తమ పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి ఎవరైనా తమను ప్రశ్నించవచ్చని సుజనా స్పష్టం చేశారు.
50 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పడాల గంగాధర్ జనసేన డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, టీడీపీ సీనియర్ నేత పీతా బుజ్జితో కలిసి కొత్తపేట గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి టైలర్ పేట పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను మొర పెట్టుకున్నారు. కొండ ప్రాంతాల్లో తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఇళ్ళ రిజిస్ట్రేషన్ల విషయంలో వైసీపీ ప్రభుత్వం తమను మోసం చేసిందని వాపోయారు. మురుగునీరు, మంచినీరు కలిసి వస్తున్నాయని మొరపెట్టుకున్నారు. స్థానికుల సమస్యలు విని సుజనా చలించిపోయారు.
స్థానికుల పరిస్థితి కలచివేస్తోందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కార్యాచరణను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలను వంద రోజుల్లో పరిష్కరించి చూపుతానన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే నిజమైన అభివృద్ధి ఎలా ఉంటుందో చూపుతామన్నారు. మోదీని కూడా తీసుకొచ్చి ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తామన్నారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చేస్తామని, ప్రసూతి ఆస్పత్రిని నిర్మిస్తామని, ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.
ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ముందుగా ట్రక్ టెర్మినల్ నిర్మాణంతో కొంతవరకు తగ్గిస్తామని అక్కడ నుంచి చిన్న వాహనాల ద్వారా లోపలకు సరుకులు తెచ్చే ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ముస్లింలను రెచ్చగొడుతూ వైసీపీ



రాజకీయ పబ్బం గడుపుకుంటోందని దుయ్యబట్టారు. వైసీపీ మాటలను నమ్మ వద్దని, ప్రచారాలను తిప్పికొట్టాలని విజప్తి చేశారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని, అందరికీ అండగా ఉంటానని సుజనా భరోసా ఇచ్చారు. హామీలు ఇచ్చి గెలిచిన ప్రజా ప్రతినిధి, వాటిని అమలు చేయకపోతే రీకాల్ ఉండాలనేది తన అభిప్రాయమని సుజనా మరోసారి వ్యాఖ్యానించారు.
కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించారని టీడీపీ సీనియర్ నేత నాగుల్ మీరా అన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని వెల్లంపల్లి శ్రీనివాస రావు, కేశినేని నాని విస్మరించారని, వీరికి స్థానిక ప్రాంతాల పేర్లే తెలియని ఎద్దేవా చేశారు.
మోదీ, చంద్రబాబుతో సత్సంబంధాలు కలిగిన సుజనాని గెలిపించుకుంటే విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ప్రజలందరూ ఆశీర్వదించాలని నాగుల్ మీరా విజప్తి చేశారు. ప్రచారంలో సుజనాకు మద్దతుగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేత పైలా సోమినాయుడు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024



# లోకేష్ సమక్షంలో టిడిపిలోకి గుంటూరు నేతలు

### గల్లా మాధవి ఆధ్వర్యాన పశ్చిమలో భారీగా చేరికలు

**అమరావతి:**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి, గుంటూరు పశ్చిమ పరిశీలకులు మల్లెల రాజేష్ నాయుడు, సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యాన 60మంది పార్టీలో చేరిన వారికి యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించు కునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున నాయకులు తరలివచ్చి టిడిపిలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నేతృత్వంలో పనిచేయడానికి కలిసి వచ్చే వారందరికీ పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వస్తున్న నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషిచేయాలని, వారందరికీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని తెలిపారు.

పార్టీలో చేరిన వారిలో తేలుకుట్ల హనుమాయమ్మ (19వ డివిజన్ కార్పొరేటర్), సాదు ఉమామహేశ్వరి (23వ డివిజన్ కార్పొరేటర్), వైసిపి జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె మహబూబ్ బాషా (టెంట్ హౌస్ బాబు), ఎస్ కె బాషా (19వడివిజన్ వైసిపి అధ్యక్షుడు), సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు, సమీర్ బాషా, అరవింద్, ఫిరోజ్,





శ్రీరాములు, మణికంఠారెడ్డి, సిరా నాగతేజ, అజీజ్, ఒంగోలు శ్రీను, మహమ్మద్ దాదా కరీమ్, వెంకటేశ్వర్లు, తుమ్మల నాగేశ్వరరావు, షేక్ సుభాని, సుబ్బారెడ్డి, షేక్ రసూల్, అడకా వెంకట్రావు తదితరులు ఉన్నారు.



# పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం

- అరాచక పాలన అంతమే కూటమి లక్ష్యం
- స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- తాగు, సాగునీరు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే కూటమి
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- జగన్ అరాచకాలు, అవినీతిపై చార్జిషీట్ విడుదల

**సత్తెనపల్లి, మహానాడు:**
సత్తనపల్లి పట్టణం రఘురాంనగర్ కన్నా కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్డీఏ చార్జిషీట్‌ను ఆవిష్కరించారు. జగన్ చేసిన అరాచ కాలు, అవినీతిపై మాట్లాడుతూ విశ్వసనీయత, నైతికత లేని ముఖ్యమంత్రి ఈ జగన్‌రెడ్డి మద్యం రేట్లు పెంచి లక్ష కోట్లు దోచాడని ధ్వజమెత్తారు. పదిసార్లు కరెంటు చార్జీల బాదుడుతో ప్రజలపై 75 వేల కోట్ల భారం వేసి కోలుకోలేని దెబ్బతీశాడని విమర్శించారు. జల విద్యుత్ శక్తి ప్రాజెక్టుల ఒప్పందాలు రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల సబ్‌ప్లాన్‌ల నిధులు లక్ష కోట్ల దారి మళ్లించినట్లు వివరించారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక వాటిని నిర్వీర్యం చేసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై జగన్ స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకోవ టం సిగ్గుచేటన్నారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పూర్తి చేయకుండా మోసం చేశాడు. ల్యాండ్ మాఫియా గద్దలు వైకాపా నాయకులు. ఇసుక, గ్రావెల్ మాఫియాతో లక్ష కోట్లు దోపిడీ చేశారు. రాజధాని అమరావతి విధ్వంసం చేశారు. మూడుముక్కల రాజధాని ఆటతో దేశంలో నవ్వులపాలు చేశారు. అస్మదీయ కంపెనీలకు లక్షల ఎకరాలు కేటాయింపు చేశారు. రాష్ట్రంలో ఐపీసీ కోడ్ నడవటం లేదని, వైసీపీ కోడ్ నడుస్తోందన్నారు. ఏపీలో నేరాలు దారు ణంగా ఉన్నాయి. ఒక నరరూప రాక్షసుడికి ఇంకోసారి అధికారం ఇస్తే ఈ రాష్ట్రాన్ని అంధకా రంలోకి నెట్టి వేస్తాడని, ఈ రాష్ట్రాన్ని రక్షించుకోవడం కోసం అన్ని పార్టీలు ఏకమై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. రైతులు, నిరుద్యోగుల భవిష్యత్తు కోసం, రాజధాని, పోలవరం కోసం కోసం, గోదావరి కృష్ణా నదికి తీసుకువచ్చి పల్నాడు ప్రాంతం సస్యశ్యామలం చేయడం కోసం కూటమిని గెలిపించుకోవాలని కోరారు.

**అమరావతి:** కాకినాడ జిల్లా టీడీపీ సీనియర్ నేత యనమల కృష్ణుడు శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయనతో పాటు టీడీపీ నేతలు పి.శేషగిరిరావు, పి.హరికృష్ణ, ఎల్.భాస్కర్ కూడా వైసీపీ కండువాలు కప్పుకు న్నారు. తుని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా, కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమ లశెట్టి సునీల్ వారి వెంట ఉన్నారు.



# రైల్వే జోన్ ఆలస్యానికి జగన్ రెడ్డి కారణం

- విశాఖకు రైల్వే జోన్ రావడం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అవ్వడం జగన్ రెడ్డి, బొత్సకు ఇష్టం లేదు
- రైల్వే జోన్‌కు కేంద్రం నిధులు ఇచ్చినా భూమిని కేటాయించలేదు
- 2020-21లో కేటాయించిన రూ. 106 కోట్ల నిధులు నిరుపయోగంగా మారి వెనక్కి వెళ్లాయి
- జగన్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు రావడంతో 2023 డిసెంబర్ తరువాత ముడసర్లోవ ముంపు ప్రాంతంలో భూమి కేటాయింపు
- ముంపు ప్రాంతంలో భవనాలు కట్టడం సాధ్యం కాదన్న కేంద్ర మంత్రి
- రైల్వే జోన్ ఏర్పాటు చేయకుండా కేంద్రమే ఆలస్యం చేసిందంటూ మరోసారి ఉత్తరాంధ్ర ప్రజలను, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న జగన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ
- బొత్స వ్యాఖ్యలపై కూటమి నాయకుల మీడియా సమావేశం వివరాలు

**విజయవాడ,మహానాడు:**
జగన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ అబద్ధాలు, అసత్యాలాను ప్రచారం చేస్తున్నారని కూటమి నేతలు మండి పడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు.

బీజేపి అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ..

రైల్వే జోన్ విశాఖకు రావాలనే చిత్తశుద్ధి జగన్ రెడ్డి, వైసీపీకి లేదు. కేవలం రాజకీయ లబ్ధికోసమే వాస్తవాలను పక్కదారి పట్టిస్తున్నారు. అందులో భాగంగానే అసత్యాలను అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఏపీ పర్యటనలో భాగంగా ఏపీలో జరుగుతున్న దుర్మార్గాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చెప్పారు.

దాన్ని జగన్ రెడ్డి, జే గ్యాంగ్ జీర్ణించుకోలేకపోతుంది. వాస్తవాలను అణచిపెట్టడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులు. అవినీతి కూపంలో మునిగిపోయి ప్రభుత్వ సొమ్ములు పోతే ఏం చేస్తామన్న అసమర్ధ మంత్రి బొత్స... ఇలాంటి అసమర్ధ మంత్రి.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను విమర్శించే స్థాయి లేదు.

విశాఖ రైల్వేజోన్‌పై అబద్దాలను చిలక పలుకులుగా చెబు తున్నారు. రైల్వేజోన్ ఆలస్యంపై మేము ఇది వరకే పోరాడాం. ఇప్పుడు మంత్రి బొత్స అవాస్తవాలతో అవాకులు, చవాకులు పేలుతున్నారు. ఏపీలో రైల్ల వ్యవస్థకి కేంద్రం పెద్ద ఎత్తున సహకారం అందించింది.

విశాఖలోని బీర్టీఎస్ రహదారి కోసం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర నుండి రైల్వేస్టేషన్ దగ్గరకు ఉన్న రైల్వే భూములు తీసుకుని ప్రత్యామ్నాయంగా ముడసర్లోవ రిజర్వాయర్ వద్ద 52. ఎకరాల 20 సెంట్లు భూమి(ముంపు భూమి) ఇచ్చి దాన్ని రైల్వే జోన్ కోసం ఇచ్చినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు.

రోడ్ల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖను కోరితే ఇచ్చిన రైల్వే భూములకు బదులు ముడసర్లోవలో రాష్ట్రం రైల్వే శాఖకు భూమి ఇచ్చింది. అయితే ఆ భూమి చుట్టూ 800 ఎకరాల్లో ఎటువంటి భవన నిర్మాణాలు చేపట్టకూడదని ఈ జగన్ రెడ్డికి, ఆయన మంత్రి వర్గంలో ఉన్న బొత్సకు తెలియదా? 2019లో వైసీపీ అదికారంలోకి వచ్చిన తరువాత



విశాఖ రైల్వే జోన్ కు అవసరమైన భూమిని ఇవ్వడంలో 2023 డిసెంబర్ వరకు తాత్సారం చేసిన మాట వాత్సవం. కేంద్ర రైల్వేశాఖ అనేక సార్లు విశాఖ రైల్వే జోన్ కు భూమిని అడిగినా భూమి ఇవ్వకుండా మరో వైపు కేంద్రం రైల్వే జోన్ ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేస్తుందని వైసీపీ నేతలు అబద్దాలు చెబుతున్నారు.

2020 -21 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్ లో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు రూ. 106 కోట్లను కేటాయించింది. జగన్ రెడ్డి రైల్వే జోన్ కు భూమి కేటాయించక పోవడంతో ఆ నిధులు మురిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పదేపదే అడగ్గా... చివరికి 2023లో భూమిని కేటాయించారు. కాని ఆ భూమిని బదలాయించడంలో కూడా తాత్సారం చేశారు. దీనిపై విమర్శలు వస్తుండటంతో హడావిడిగా భూమిని కేటాయిస్తూ ఇప్పటి కేంద్రమంత్రి అశ్వీని వైష్ణవ్ కి విశాఖలో కొన్ని రెవెన్యూ పత్రాలను అందించారు. ఇప్పుడు ఆ పత్రాలను చూపించి బొత్స ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు.

వాస్తవానికి ముడసర్లోవలో కేటాయించిన భూమి ముంపు ప్రాంతం. అక్కడ భవన నిర్మాణాలు చేయడానికి వీలు పడదు. ముడసర్లోవ ముంపు ప్రాంతంలో ఇచ్చిన భూమిలో భవన నిర్మాణాలు వీలు పడదని రాజ్యసభలో ఎంపి కనకమేడల అడిగిన ప్రశ్నకు సాక్షాత్తు రైల్వే శాఖ మంత్రి సమధానం చెప్పారు. వరదలో మునిగిపోయే భూమిని చూపి రైల్వే జోన్ కు భూమి ఇచ్చామని చెప్పడం ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరి మనోభావాలను దెబ్బతీయడమే అవుతుంది.

2014కు ముందు కాంగ్రెస్ పాలనలో మంత్రిగా ఉన్న బొత్స, ఎంపీగా ఉన్న జగన్ రెడ్డి ఏనాడు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు గురించి అడగలేదు. నేడు మళ్లీ రైల్వే జోన్ పై రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. ఏపీలో రైల్వే అభివృద్ధికి కాంగ్రెస్ 2009 -2014 వరకు సంవత్సరానికి సగటున రూ. 886 కోట్లు మాత్రమే ఇచ్చింది. బీజేపీ అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి సగటున రూ.7,500 కోట్లను ఏపీలో రైల్వే అభివృద్ధికి కేటాయించింది.

ఏపీలో 31 కొత్త ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. 5,581 కిలోమీటర్ల పరిధిలో రూ. 70 వేల కోట్ల విలువైన పనులు వివిధ దశలో ఉన్నాయి. అమృత్ భారత్ లో భాగంగా 72 రైల్వే స్టేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నారు. ఇంత చేస్తుంటే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పై బొత్స విమర్శలు చేయడం సిగ్గుచేటు. బొత్స చేస్తున్న విమర్శలు ఆకాశంపై ఉమ్మి వేయడం లాంటిదే.

టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ..

విభజన చట్టంతో ఏపీ అభివృద్ధి చెందుతుందని 2014కి ముందు కాంగ్రెస్ పార్టీ అనేక మాటలు చెప్పింది. వాటిలో భాగంగా ఏపీకి రైల్వే జోన్ ఇచ్చామని రైల్వే జోన్ తో ఏపీలో రవాణా వ్యవస్థ అభివృద్ధి చెంది అనేక ఉద్యోగ అవకాశాలు వస్తాయని నమ్మబలికారు.

2014కు మందు మంత్రి బొత్స సత్యనారాయణ భారీ పరిశ్రమలు, పంచాయతీ, రవాణా, మర్కెటింగ్ శాఖా మంత్రిగా ఉన్నారు. రైల్వే జోన్ పట్ల బొత్సకు చిత్త శుద్ధి ఉంటే, రైల్వే జోన్ ను ఉత్తరాంధ్రకు త్వరగా తెచ్చుకోవాలని ఉంటే, రైల్వే జోన్ ఉత్తరాంధ్రాలోనే ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకున్నట్లుగా బొత్సకు కూడా ఉండి ఉంట్లే విభజన చట్టం తయారు చేసేటప్పుడే ఎటువంటి అవరోధాలు లేకుండా విశాఖలోనే రైల్వే జోన్ ఏర్పాటుకు కృషి చేసేవారు.

పీయూష్ గోయల్ మీద బొత్స సత్యనారాయణ అనవసరంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నాడు. 2014 ముందు రాష్ట్రమంత్రిగా ఉన్న బొత్స విభజన చట్టాన్ని తయారు చేయడానికి మంత్రిగా ప్రాధాన్యత ఉన్నప్పుడు నీవు ఎందుకు స్పష్టమైన విధి విధానాలను రూపొందించలేకపోయావు. ఆరోజు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్‌లో జగన్ రెడ్డి కూడా ఒక పార్లమెంట్ సభ్యుడు. విశాఖ రైల్వే జోన్ కు సంబంధించి ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆనాడు కాంగ్రెస్ ఎంపీగా జగన్ రెడ్డిపై లేదా? ఈ ప్రశ్నలకు జావాబు చెప్ప కుండా ఇంకా కేంద్రం రైల్వే జోన్ ప్రకటించలేదంటూ జగన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేయడం ఎంత వరకు సమంజసం.

విశాఖలోనే రైల్వే జోన్ అనేది ఎక్కడ కూడా కేంద్రం విభజన చట్టంలో పెట్టలేదు. విశాఖలో రైల్వే జోన్ కావాలిని నాటి ఏపీ కాంగ్రెస్ ప్రభుత్వం కోరలేదు. ఆప్రాంత మంత్రి గా ఉన్న బొత్స కోరలేదు. ఆ ప్రాంతంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయడం మంత్రి బొత్సకు అసలు ఇష్టం లేదు. ఏపీకి రైల్వే జోన్ ఇస్తాం మీకు అనుకూలమైన చోట పెట్టుకోవచ్చుమని మాత్రమే విభజన చట్టంలో పేర్కొన్నారు.

2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రాన్ని వేగవంతా అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారు. అందులో భాగంగా నీటి వనరులు బాగా ఉన్న అమరావతి రాజధానిగా నిర్మిస్తే అందరికి అనుకూలంగా ఉంటుందని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కేంద్రం ప్రతి పక్షాలతో చర్చించాక అందరి నిర్ణయంతో రాజధాని నిర్మాణం చేపట్టారు. దాన్ని ఈ జగన్ రెడ్డి మంట కలిపాడు. పోలవరం పూర్తి అయితే ప్రాజెక్టుకు ఉత్తరం, దక్షిణం వైపు ఉన్న ప్రజలకు నీటిని అందించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చని వేగవంతంగా పోలవరం నిర్మాణానికి చంద్రబాబు పూనుకున్నారు. దాన్ని జగన్ రెడ్డి సర్కార్ తుంగలో తొక్కి పోలవరాన్ని పూట్లోకి నెట్టాడు.

రైల్వే జోన్ కోసం రాయలసీమలో నుండి కూడా అనేక విజ్ఞప్తులు వచ్చినా... ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పటి నుండో కోరుకుంటున్నందున... ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష అయిన రైల్వే జోన్ కోసం అనేక సార్లు కేంద్రం చుట్టూ చంద్రబాబు తిరిగి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు కు 2019 ఫిబ్రవరిలో మోడీతో ప్రకటన చేయించారు. రైల్వే జోన్ కోసం వైసీపీ ఏ ప్రయత్నం చేయలేదు. దానిపై ఏరోజు మాట్లాడలేదు. రైల్వో జోన్ కోసం కేటాయించిన నిధులు కూడా వాడుకోకుండా మురిగిపోయేలా చేశాడు. విశాఖకు రైల్వే జోన్ రావడం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అవ్వడం జగన్ రెడ్డి, బొత్సకు ససేమీరా ఇష్టం లేదు.

అమరావతి, పోలవరం, రైల్వే జోన్ లాంటి అనేక ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ సాయంతో చంద్రబాబు తెచ్చారు. కాబట్టే జగన్ రెడ్డి వాటిని విధ్వంసం చేస్తున్నాడు. అమరావతిని ముక్కలు చేసినట్లే చంద్రబాబు సహకారంతో వచ్చిన విశాఖ రైల్వే జోన్ కు భూమి కేటాయించకుండా నాశనం చేశారు. ఉత్తరాంధ్ర వాసైనా మంత్రి బొత్సకు కూడా ఆప్రాంతం ప్రజలపై మమకారం లేదు. విభజన సమయంలో మంత్రిగా, నేడు మంత్రిగా ఉన్నా బొత్స తప్పుడు ప్రకటనలు చేయడం తప్పా ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదు. ఉత్తరాంధ్ర ప్రజలు దీన్ని గుర్తు పెట్టుకుని బొత్సకు, ఈ జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి.

జనసేన అధికార ప్రతినిధి గౌతమ్ మాట్లాడుతూ...

రైల్వే జోన్‌పై పదే పదే అబద్దాలు చెబుతూ జనాలను జగన్ రెడ్డి, బొత్స సత్యనారాయణలు మోసం చేస్తున్నారు. జోన్ ఏర్పాటు ఇష్టం లేక విశాఖ రైల్వే జోన్‌కు వరదలు వస్తే కొట్టుకు పోయే స్థలం కేటాయించి.. రైల్వే జోన్ కు స్థలం ఇచ్చామంటూ మోసం చేస్తున్నారు. విశాఖలో రైల్వే జోన్ కు కేటాయించడానికి ఎక్కడా భూములు లేవా?... అన్నీ వైసీపీ నేతలు దోచేశారా? ఎంటనే సమాధానం చెప్పాలి.

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 28, ఏప్రిల్ 2024

## ప్రభుత్వ ఉద్యోగి అవినీతి రాజ్య వ్యతిరేక నేరమే

- సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం

న్యూఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగి చేసే అవినీతిని రాజ్యానికి, సమాజానికి వ్యతి రేకంగా చేసిన నేరంగానే చూడాలని సుప్రీం కోర్టు అభిప్రాయ పడింది. డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని మోసం చేసిన నిందితులకు సంబంధించిన క్రిమినల్ కేసును సంబంధిత కక్షిదారుల మధ్య రాజీ కుదిరిందన్న కారణంతో మద్రాసు హైకోర్టు కొట్టి వేయడాన్ని సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం తప్పు పట్టింది..



హైకోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టి నిందితులపై క్రిమినల్ ఫిర్యాదును మళ్లీ తెరవాలని ఆదేశించింది. డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలను కొనేవారు తిరిగి ఆ మొత్తం సంపాదించడానికి అవినీతికి పాల్పడతారని దీంతో పరోక్షంగా ప్రజలు బాధితులు అవుతారని అందువల్ల ఇలాంటి కేసుల్లో నిందితులను ఉపేక్షించ కూడదని ధర్మాసనం పేర్కొంది.

# పాత సీసాలో పాత సారా జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో

- తల్లి, చెల్లి, ఏ గల్లీ లేని సిల్లీ జగన్మోహన్ రెడ్డి
- బ్యాండేడ్ బాయ్ ఐదేళ్ల తర్వాత పోలవరం కంప్లీట్ చేస్తానని చెప్పడం హాస్యాస్పదం
- కూటమికి ఓటు వేస్తేనే మహిళల మాంగల్యాలు పదిలం
- నరసాపురం ఎంపీ, ఉండి టిడిపి అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

ఉండి,మహానాడు: జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో పాత సీసాలో పాత సారా లాగా ఉందని నర్సాపురం ఎంపీ, ఉండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికే మహిళల ఆదరణ చూరగొన్నాయని తెలిపారు. మహిళలకిచ్చిన గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలు వారి జీవనాన్ని మరింత మెరుగుపరచనున్నాయని అన్నారు.

శనివారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నాసిరకమైన, చెత్త మద్యాన్ని కట్టడి చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి ఖర్చు చేసే నిధుల బర్డెన్ కూడా తగ్గుతుందన్నారు. మహిళల మాంగల్యాలు నిలబడు తాయని, మహిళల ప్యాకెట్ మనీని వారి భర్తలు లాక్కుని అవకాశం ఉండదన్నారు.

జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ఉత్పత్తి చేస్తున్న మద్యంలో మాదకద్రవ్యాలను కలుపుతున్నారేమో, ఆ మద్యం సేవించిన వారు, తీవ్రంగా మద్యానికి బానిసలైపోతున్నారన్నారు.. గతంలో మాదిరిగానే నాలుగు కాలాలపాటు ఆరోగ్యంగా జీవించడానికి అనువైన నాణ్యమైన మద్యం, తక్కువ ధరకే అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు..

### అంతా మంచే జరగాలంటే చంద్రబాబు నాయుడు రావాలి

రాష్ట్రానికిఅంతా మంచే జరగాలంటే అధికారంలోకి చంద్రబాబు నాయుడు రావాలని రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, ఉరేసుకోవాలంటే ఫ్యానుకు ఉరేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 30 నుంచి 35 శాతం మంది ఫ్యానుకు ఉరేసుకోవాలనుకుంటున్నారని, 55 శాతం మంది సైకిల్, గాజు గ్లాసు, కమలం గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధపడ్డారన్నారు. కూటమిలో ప్రధాన పార్టీగా టిడిపి మెజారిటీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్ రోజుకింత పడిపోతుందని, ఆయన గ్రాఫ్ తుస్సు మంటోందని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి తన నుదుటికి ఉన్న ప్లాస్టర్ తీసి ఆయన అభిమానులకు ఊరటను కలిగించారని ఎద్దేవా చేశారు. ఇక కొద్ది గంటల తర్వాత మీడియా ముందుకు సజ్జల రామకృష్ణారెడ్డి వచ్చి జగన్మోహన్ రెడ్డి నిజాలనే మాట్లాడుతారని, చేయగలిగింది చెబుతారంటూ కవరింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి అంటే ఏమిటో తెలియదని మరోసారి స్పష్టమైంది. సంక్షేమం చేయగలిగే సత్తా ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సామర్థ్యం ఉన్న నాయకుడు మా పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే నన్నది ప్రజలకు మరోసారి అర్థమయిందని రఘు రామకృష్ణంరాజు వెల్లడించారు .

### దశల వారీగా వృద్ధాప్య పింఛన్లు పెంపు అంటూ 2028 లో పెంచుతారట...

దశలవారీగా వృద్ధాప్య పింఛన్లను పెంచుతామని మేనిఫెస్టో విడుదల సందర్భంగా పేర్కొన్న జగన్మోహన్ రెడ్డి, వెంటనే వృద్ధాప్య పింఛన్లను పెంచకుండా 2028 లో పెంచుతారట అని రఘురామ కృష్ణంరాజు అపహాస్యం చేశారు. ఎందుకంటే 2029లో మళ్లీ ఎన్నికలు వస్తాయి కాబట్టి 2028లో, 2029 లో దశలవారీగా వృద్ధాప్య పింఛన్లను పెంచుతామని జగన్మోహన్ రెడ్డి పేర్కొనడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలంతా అర్థం చేసుకోవాలన్నారు.

తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన వృద్ధాప్య పింఛన్లను జూలై మాసం లో మూడు నెలలది కలిపి ఒకేసారి ఇవ్వనున్నట్లు కూటమి నాయకుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారని గుర్తు చేశారు. మనసున్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చేది 3000 అయితే, చంద్రబాబు నాయుడు ఇచ్చేది 7వేల రూపాయలను గుర్తు చేశారు.

జగన్మోహన్ రెడ్డికి మనసు ఉంది... మానవత్వం ఉంది, కల్మషం లేదనే తీపి మాటలను చెబుతూ, మోసపు ప్రకటనలు చేశారని ధ్వజమెత్తారు. చిన్నపిల్లలు అంటే జగన్మోహన్ రెడ్డికి గుండెల్లో ఉంటారని పేర్కొంటూ, అమ్మ ఒడిని గతంలో 15000 ఇచ్చామని, మరో రెండు వేలు పెంచి 17వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారన్నారు. గత ఐదేళ్లలో అమ్మ ఒడి పథకాన్ని, ఒక ఏడాది లబ్ధిదారులకు ఎగవేశారని గుర్తు చేశారు. అందులో నుంచి 2000 రూపాయలు కోత విధించి, కేవలం 13 వేల రూపాయలను మాత్రమే తల్లుల అకౌంట్లో జమ చేశారన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో సగం మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలను సగం మంది విద్యార్థులు చదువుతున్నారన్న రఘురామకృష్ణంరాజు, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను తనిఖీ చేసే అధికారాన్ని విద్యార్థుల తల్లులకు కట్టబెట్టారన్నారు. ప్రైవేటు పాఠశాలలలో మాత్రం ఈ అధికారాన్ని తల్లులకు



కట్టబెట్టలేదని పేర్కొన్నారు. అమ్మబడి పథకం కింద ఇచ్చే మొత్తాన్ని 17వేల రూపాయలకు పెంచుతున్నట్లు చెబుతున్న ప్పటికీ, ఇచ్చేది మాత్రం 15 వేలేనని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తుండగా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనుందన్నారు . ఇంట్లో ఎంతమంది ఉన్నా అమ్మ ఒడి పథకం కింద జగన్మోహన్ రెడ్డి ఇచ్చేది కేవలం 15 వేల రూపాయలు అయితే, చంద్రబాబు నాయుడు ఒక ఇంట్లో చదువుకొని ఇద్దరు పిల్లలు ఉంటే 30 వేల రూపాయలు, అదే నలుగురు ఉంటే 60 వేల రూపాయలు ఇవ్వనున్నారని తెలిపారు. మనసున్న జగన్మోహన్ రెడ్డి కంటే నారా చంద్రబాబు నాయుడు రెండింతల మొత్తాన్ని ఎక్కువగా తల్లికి వందనం పేరిట చదువుకునే విద్యార్థులకు అందజేయనున్నారన్నారు.

### నాలుగేళ్లపాటు అంబేద్కర్ విదేశీ విద్యకు తిలోదకాలు

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యకు నాలుగేళ్ల పాటు తిలోద కాలు ఇచ్చారని, చివరి ఏడాదిలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరును జగనన్న విదేశీ విద్య పథకం గా మార్చి అమలు చేశారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. అంబేద్కర్ విదేశీ విద్య పేరిట గత ప్రభుత్వ హయాంలో దళితుల విద్యాభ్యున్నతికి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తే, అంబేద్కర్ వంటి మహనీయుడు పేరుని తొలగించి జగన్మోహన్ రెడ్డి తన పేరును పెట్టుకుని, దళిత విద్యార్థులకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలలోను ఒక విడత విద్యార్థులకు డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు.

జగనన్న ఆటో రిక్షా పథకం కింద ఐదేళ్లలో ఏడాదికి పదివేల చొప్పున 50వేల రూపాయలు ఇచ్చామని చెబుతూ, ఇప్పుడు లక్ష రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారన్నారు. అధికారంలోకి వస్తే మరో ఐదేళ్లపాటు ఏడాదికి పదివేల చొప్పున 50,000 ఇచ్చి, ఈ పథకానికి లక్ష రూపాయలను ఇచ్చినట్లుగా పేర్కొంటారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు . ఇక, పదేళ్లలో లక్ష రూపాయల లబ్ధి చేకూర్చామని చెబుతారని రఘురామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు.

నా అక్కా చెల్లెమ్మలకు అంటోన్న జగన్ మోహన్ రెడ్డి, ఇద్దరు చెల్లెమ్మలను రోడ్డున పడేశారని, తల్లి ప్రాణభయంతో అమెరికాకు పారిపోయిందన్నారు. తల్లి, చెల్లి, ఏ గల్లీ లేని సిల్లీ జగన్మోహన్ రెడ్డిని ఆడపడుచులు చేయి పట్టుకొని నడిపించాలట అని అపహాస్యం చేశారు. గతంలో చేయూత పథకం కింద మహిళలకు 75 వేల రూపాయలిచ్చామని, ఈసారి అధికారంలోకి వస్తే 1,50,000 ఇస్తామని ప్రకటించారన్నారు. ఇప్పటికే 75 వేల రూపాయలు ఈ పథకం కింద లబ్ధి పొందిన మహిళలకు, మరొక 75000 అందజేసి 1,50,000 ఇచ్చామంటారన్నారు.

ఈ దిక్కుమాలిన ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను కొనసాగిస్తూనే కేంద్ర ప్రభుత్వ పథకాలకు మార్జిన్ మనీ చెల్లించి వాటిని కూడా అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆల్రెడీ చెప్పారని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు.

జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలనుఅమలు చేయలేదన్నారు. ఏ ఒక్క పథకానికి కూడా మార్జిన్ మనీ చెల్లించకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని వాపోయారు. అభివృద్ధి ఎజెండాగా వెళుతూ, సంక్షేమ పథకాలకు ఎటువంటి ఆర్థిక సంక్షోభం తలెత్తకుండా గాడిలో పెట్టేందుకు నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టు అప్పటి సాగునీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ 2021 లో పూర్తి చేస్తామన్నారు.

ఆ తర్వాత 2022లో, మళ్లీ మాట మార్చి 2024 పూర్తి చేస్తామని చెప్పి, పోలవరం పనులను అటకెక్కించారని రఘురామకృష్ణం రాజు విమర్శించారు. ఇప్పుడు బ్యాండేడ్ బాయ్ ఐదేళ్ల తర్వాత పోలవరం కంప్లీట్ చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే సత్తా కేవలం ఒక్క చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉన్నదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు . అమరావతి అభివృద్ధి గురించి తన ఎన్నికల మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి ఏమీ చెప్పలేదని, అమరావతి మోడల్ ను చితక్కొట్టినవాడు ఏమి చెబుతాడని ప్రశ్నించారు.

అధికార పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు అమరావతిలో వేసిన రోడ్లను తవ్వకు పోయారన్న రఘురామ కృష్ణంరాజు, కొన్ని దారి దోపిడీ కుటుంబాలు రాజకీయాల్లోకి వచ్చాయన్నారని, దారిన పోయే వ్యక్తులను దోచుకుంటారే మోననుకుంటే, రహదారులను దోచుకున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మూడు రాజధానుల గురించి జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించినట్లు లేదన్న ఆయన, ఐదేళ్లలో భోగాపురం ఎయిర్పోర్టును పూర్తి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భోగాపురం ఎయిర్పోర్టును జిఎంఆర్ సంస్థ దక్కించుకుందని, నిర్మాణ పనులను ఆ సంస్థ చూసుకుం టుందన్నారు. దానికి జగన్మోహన్ రెడ్డికి ఏమి సంబంధం అని ప్రశ్నించారు. బహుశా నిర్మాణ పనులు పూర్తి కావడానికి ఎటువంటి లిటిగేషన్ పెట్టకుండా ఉంటానని చెప్పడానికి కాబోలు ఐదేళ్లలో భోగాపురం ఎయిర్పోర్ట్ పూర్తవుతుందని చెప్పి ఉంటారని ఎద్దేవా చేశారు

### సైకోలా మారిన జగన్మోహన్ రెడ్డి

సైకోలా జగన్మోహన్ రెడ్డి మారిపోయారని, శవాన్ని చూస్తే నవ్వుకోవడం, పెళ్లికి వెళితే ఏడుపు ముఖం పెట్టడం అతడికి అలవాటుగా మారిందని రఘురామకృష్ణం రాజు అన్నారు. జగన్మోహన్ రెడ్డికి తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత పనికిమాలిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే జవహర్ రెడ్డిని బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిందని గుర్తు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జవహర్ రెడ్డిని బదిలీ చేయడానికి ఎందుకు ఇంత తాత్సారం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు.

జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూరే ఏ పని నైనా చేయడానికి సిద్ధం అన్నట్లుగా జవహర్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లను ఇంటింటికి వెళ్లి




అందజేయాల్సి ఉండగా, అందచేయలేమని సి ఎస్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఏప్రిల్ మాసంలోనే వృద్ధాప్య పింఛన్ల కోసం లైన్లో నిలబడి 32 మంది వృద్ధులు చనిపోయారని సాక్షి దినపత్రికలో రాశారని గుర్తు చేశారు. మరి మే మాసంలో లైన్లో నిలబెట్టి ఎంతమంది వృద్ధులను చంపాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. ఈ మారణకాండ ఇలాగే కొనసాగితే, దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన వాలంటరీ వ్యవస్థను స్వచ్ఛంద సంఘాలు అడ్డుకోవడం వల్లే ఈ పరిస్థితులు తలెత్తాయని ప్రచారం చేసుకోవడానికి వృద్ధుల ప్రాణాలతో చెలగాట మాడాలని చూస్తున్నారన్నారు.

గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో పనిచేసే సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేయించాలని ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారని గుర్తు చేశారు. నా స్థాయిలో నేను కూడా అదే విషయాన్ని చెబుతున్నానని అన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క పోస్ట్ మెన్ 50 నుంచి 100 ఉత్తరాలను అవలీలగా ఇంటింటికి తిరిగి ఇస్తారని, అదే గ్రామ సచివాలయ సిబ్బంది తమ పరిధిలో ఒక్కొక్కరు 50 నుంచి 100 మంది వృద్ధులకు పింఛన్లను అందజేయలేరా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి, జవహర్ రెడ్డి లు ఇలాగే నరమేధాన్ని కొనసాగిస్తే ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా ఈ నరహంతకుల్ని ఇంటికి పంపుతారన్నారు.

చిన్నాన్నను ఎవరు లేపేశారో అందరికీ తెలుసు నన్న జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి చిన్నపిల్లవాడని, వైఎస్ వివేకానంద రెడ్డి హంతకులు ఎవరో దేవుడికి తెలుసు నాకు తెలుసు అని నిజమే చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహార శైలిపై, రాష్ట్రంలో జరుగుతున్న నరమేధంపై ప్రధానమంత్రికి, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారికి లేఖలు రాయనున్నట్లు రఘురామకృష్ణంరాజు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఒకటి రెండు రోజుల వ్యవధిలో బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్న ఈ నర మేధాన్ని చూసి ఆయనకు మనసు మానవత్వం ఉందంటే ఎవరు నమ్మరు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి మారాలి. ప్రజలు ఆయన్ని మార్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంట్లో నుంచి బయటకు రాలేనంత సిగ్గుతో తల దించుకునే విధంగా ఓడించడానికి ప్రజలు సిద్ధమయ్యారు. జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ప్రకటించే సమయంలో నాకు మనసు ఉంది. మానవత్వం ఉంది అని పేర్కొనడం చూస్తే మాయాబజార్ సినిమాలో రేలంగి పోషించిన ఉత్తర కుమారుడి పాత్రే గుర్తుకు వచ్చిందన్నారు.

### రెండవ, మూడవ స్థానం కోసం వైకాపా అధికార, అనధికారిక అభ్యర్థుల మధ్య పోటీ

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండవ, మూడవ స్థానాల కోసం వైకాపా అధికారిక, అనధికారిక అభ్యర్థి మధ్య పోటీ నెలకొందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. సాక్షి దినపత్రికలో శివరామరాజు పన్నిన వ్యూహానికి రఘురామ కృష్ణంరాజు ఉక్కిరిబిక్కిరి అని, రఘురామది మూడవ స్థానమేనంటూ రాశారన్నారు. ఎమ్మెల్యే రామరాజు, ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నట్లు పై కనిపిస్తున్నప్పటికీ, ప్రచారం చేయడం లేదంటూ సాక్షి దినపత్రికలో ప్రజల్లో అపోహ కలిగించే విధంగా కథనాలను రాస్తోందని తెలిపారు.

ఎన్నికల్లో పోటీకి నరసింహారాజుకు వైకాపా నాయకత్వం ఎంత డబ్బులు ముట్ట చెప్పిందో నేను రివీల్ చేయను. శివరామరాజు ఎల్లో ముసుగు వేసే ప్రయత్నాన్ని సాక్షి దినపత్రిక చేసినప్పటికీ ఆయన ఎల్లో ముసుగు తొలగిపోయింది. శివరామకృష్ణం రాజుకు తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ప్రజలందరికీ అర్థమయింది. శివరామరాజు, వైకాపా మనిషి అని తెలిసిపోయింది. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉంటూ పల్లె నిద్ర పేరిట చేపట్టిన కార్యక్రమంలో కూడా శివరామరాజు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలని అభ్యర్థించారు.

కావాలంటే వారి పేర్లు చెబుతాను వెళ్లి మీరు ఆరా తీయండి అంటూ మీడియా ప్రతినిధులకు రఘురామకృష్ణం రాజు సూచించారు. ఎన్నికల్లో పోటీ కోసం శివరామరాజుకు వైకాపా నాయకత్వం దశలవారీగా 20 కొట్టారట. గతంలో ఎంపీకి పోటీ చేయమని శివరామరాజుకు ఎవరు చెప్పారు. ఎంపీకి పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యే సీటు కావాలంటే ఎలా ఇస్తారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ కేటాయించారని, నా కర్మ కాలి నరసాపురం పార్లమెంట్ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారని, పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి సీటు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ ఒక్క స్థానంలో వర్మకు కేటాయించారన్నారు. నేను పోటీలో ఉండాల్సిన అనివార్య పరిస్థితుల్లో ఉండి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు.

### సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్న రామరాజు

రామరాజు నాకు అన్ని విధాలుగా సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఈరోజు ఉదయం కూడా మూడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాం. సాయంత్రం మరో మూడు గ్రామాలను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున శివరామరాజు నామినేషన్ దాఖలు చేశారని, ఒక పార్టీలో కొనసాగుతూ, మరొక పార్టీ సభ్యుడనని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు.

ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేయడానికి ఆయన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున పోటీ చేస్తున్నానని చెబుతున్నారని ఒక మీడియా ప్రతినిధి రఘురామ కృష్ణంరాజు దృష్టికి తీసుకురా, ఇప్పుడు ఆయన ఉన్నది 9వ స్థానంలోనే కదా అంటూ రఘురామకృష్ణం రాజు ఎదురు ప్రశ్నించారు. అఫీషియల్ గా ఒక పార్టీలో చేరి, అనఫీషియల్ గా మరొక పార్టీతో పొలిటికల్ సంబంధాన్ని కొనసాగిస్తున్న శివరామరాజు, జగన్మోహన్ రెడ్డిలు గోదావరి ప్రాంత ప్రజలను తింగరోళ్లని అనుకుంటున్నారా అని రఘురామ కృష్ణంరాజు నిలదీశారు . గోదావరి ప్రాంత ప్రజలు ఆవలిస్తే పేగులు లెక్క పెట్టే రకమని గుర్తు చేశారు.

గంగ చంద్రముఖిగా మారినట్లుగా శివరామరాజు పూర్తిగా వైకాపా మనిషిగా పరిణామం చెందారు. ఇప్పుడు ఆయనని టిడిపి రెబల్ అభ్యర్థి అంటే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. నేను వైకాపా అభ్యర్థిని అని చెప్పుకుంటే నరసింహారాజు కంటే తోపు అనుకొని వైకాపా ఓటర్లైన ఆయనకు ఓటు వేస్తారన్నారు. శివరామరాజుకు ఇప్పటికే నరసింహారాజు డేరా బాబా అని పేరు పెట్టారట... ఎందుకో నాకు తెలియదు కానీ ఆ పేరు పాపులర్ అయ్యిందన్నారు.

ఎన్నికలకు ముందు ఎవరైనా అప్పులను తీరుస్తారా అని ప్రశ్నించిన రఘురామ కృష్ణంరాజు, యుగయుగాలుగా ఉన్న అప్పులను తీర్చేందుకు శివరామరాజు ఒక నలుగురికి ఫోన్ చేశారన్నారు. వైకాపా నాయకత్వం నాకు డబ్బులు ఇవ్వలేదని కాణిపాకం వినాయక స్వామి దేవస్థానంలో శివరామరాజు ప్రమాణం చేయాలని, శివరామరాజుకు డబ్బులు ఇవ్వలేదని జగన్ మోహన్ రెడ్డి ఏదైనా చర్చిలో ప్రమాణం చేయాలన్నారు. ఫ్యాన్ గుర్తు ఓట్లు రెండుగా చీలిపోవడంతో, నా మెజారిటీ మరింత పెరిగే అవకాశం ఉందని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

# అమరావతి
కృష్ణా, గుంటూరు



జనం గుండె చప్పుడు
# మహానాడు
7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024


## సంపద సృష్టించే నాయకుడు కావాలా...
# దోచుకునే వాడు కావాలా?

- ఐదేళ్లలో అన్ని వర్గాలకు అన్యాయం
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం


**సత్తెనపల్లి, మహానాడు:**
సంపద సృష్టించే నాయకుడు కావాలో...దోచుకునే వాడు కావాలో ఆలోచించుకోవాలని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. సత్తెనపల్లి రూరల్ మండలం దీపాల దిన్నెపాలెం, అబ్బూరు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియో జకవర్గం యువ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరావు ఆయన వెంట ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ టీడీపీ సూపర్ 6 పథకాలు వివరించారు. ఐదేళ్ల జగన్ పాలనలో నిరుద్యోగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, హామీలు నెరవేర్చి ఓట్లు అడుగుతా అని చెప్పి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని ఓట్లడుగుతావో చెప్పాలని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రోడ్లు వేయలేదు..ప్రాజెక్టులు లేవు.. పరిశ్రమలు లేవు.. ఉద్యోగాలు లేవు..అభివృద్ధి అనేది లేదు. విధ్వంసమే జగన్ విధానం. తన రాజకీయ స్వార్థం కోసం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టడమే తెలుసు. ఏ ఒక్క వర్గానికైనా న్యాయం జరగలేదు.



దళితులను మోసం చేస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయని జగన్‌కు దళితులను ఓటు అడిగే హక్కు లేదన్నారు. ముస్లిం లకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ఆర్థికంగా, రాజకీయంగా మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వం రాగానే ఆ పథకాలను రద్దు చేసిందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఏ బటన్ నొక్కాలో ఆలోచించి నొక్కాలని, విధ్వంస పాలనకు ముగింపు పలికి వెలుగునిచ్చే పాలన తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రచార రథానికి నిప్పు

- అన్నమయ్య జిల్లాలో ఘటన
- డ్రైవరుకు తీవ్రగాయాలు
- పరాజయం తప్పదనే అరాచకాలు: లోకేష్



**అన్నమయ్య జిల్లా, మహానాడు:**
అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం విట్టలం సమీపంలో టీడీపీ ప్రచార రథంపై పెట్రోలు పోసి వైసీపీ మూకలు నిప్పు పెట్టారు. దీంతో వాహనం పూర్తిగా దహనమైంది. వాహ నంలో డ్రైవర్ ఉండగానే దుండగులు నిప్పు పెట్టి అక్కడి నుంచి పరారయ్యారు. శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండ గులు ఈ చర్యకు పాల్పడ్డారు. ఈ ప్రమాదంలో డ్రైవరుకు తీవ్రగాయాలు కాగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. స్థానిక సీఐ పులిశేఖర్ వారికి సర్దిచెప్పి నిందితులను పట్టుకుం టామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

### వైకాపా దుర్మార్గాలకు పరాకాష్ట: లోకేష్

దారుణ పరాజయం తప్పదనే భయంతో తప్పు మీద తప్పు చేస్తున్నావు జగన్. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం విట్టలం వద్ద టీడీపీ ప్రచార వాహనానికి నిప్పు పెట్టడం వైకాపా దుర్మార్గాలకు పరాకాష్ట. డ్రైవర్ ఉండగానే పెట్రోల్ పోసి నిప్పంటించిన మీ రాక్షసత్వం సభ్యసమాజానికే సిగ్గుచేటు. అధికారం కోల్పోయే ముందైనా పశ్చాత్తాపం లేదా? జగన్ నువ్వు చేసిన ప్రతి నేరం, ప్రతి ఘోరానికి చట్టం ముందు దోషిగా నిలబడక తప్పదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు.

## ధర్మవరంలో బీజేపీ అభ్యర్థి
# సత్యకుమార్ ప్రచారం

**ధర్మవరం, మహానాడు:**
ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం రామాపురంలో శనివారం బీజేపీ అభ్యర్థి వై.సత్యకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధు సూదన్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి సత్యకుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్నఅగ్రహారంలో యరపతినేని ప్రచారం

**గురజాల, మహానాడు:**
పిడుగురాళ్ల మండలం చిన్నఅగ్రహారం గ్రామంలో గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నఅగ్రహారం గ్రామంలోని శివాలయం సెంటర్ నుంచి గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ గజమాలలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జంగా వెంకట కోటయ్య, గ్రామంలోని కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 82 శాతం పైనే ఓటింగ్ లక్ష్యం

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా
- పోలింగ్ రోజే అసలైన పండగ
- యువత బాధ్యతతో ఓటేయాలి
- తొలిసారి ఓటర్లతో "లెట్స్ ఓట్" 3కే రన్

**గుంటూరు, మహానాడు:**
మొదటిసారి ఓటు వేయనున్న ఓటర్లకు అవగాహన కల్పించేందుకు గుంటూరు ఎన్టీఆర్ స్టేడియం నుంచి కొరటిపాడు, వెల్కమ్ హెూటల్ రోడ్డు మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు 3కే నడక కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి ముకేష్‌కుమార్ మీనా పాల్గొన్నారు. ఆయనతో పాటు కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముకేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, ఓటుహక్కు వినియోగించు కోవడం వారి బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేసే పోలింగ్ రోజే అసల్కైన పండగ అని పేర్కొన్నారు. ఈ పండగలో యువత తప్పనిసరిగా పాల్గొనాలని




పిలుపునిచ్చారు.
దేశంలో అనేక ప్రాంతాలలో ఓటింగ్ శాతం అనేది చాలా తక్కువ ఉంటుందని, ఇతర రాష్ట్రాల తో పోలిస్తే మన రాష్ట్రంలో ఓటింగ్ శాతం చాలా మెరుగ్గా ఉందన్నారు. రాష్ట్రంలో నగరాలు, పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, ఈ ఓటింగ్ శాతాన్ని పెంచేందు కు వివిధ చర్యలు చేపడుతున్నామని వెల్లడిరచారు. రాష్ట్రంలో 82 శాతానికి పైగా ఓటింగ్ నమోదు చేయటమే ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.



# అరాచకపాలన అంతమే కూటమి లక్ష్యం

- మరోసారి జగన్‌కు ఓటేస్తే సర్వనాశనమే
- మాజీ మంత్రి నెట్టెం రఘురామ్
- ఐదేళ్ల పాలనపై చార్జిషీట్ బుక్ విడుదల

**జగ్గయ్యపేట, మహానాడు:**
జగ్గయ్యపేట టీడీపీ కార్యాలయంలో శనివారం ఐదేళ్ల జగన్ పాలనలో అరాచకాలు, అవినీతి పై ఎన్డీఏ చార్జిషీట్ బుక్‌ను ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల శ్రీకాంత్ విడుదల చేశారు. నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన తర్వాత జగన్ 2024 ఎన్నికలలో మరొక్క ఛాన్స్ అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుడుతోందన్నారు. ఐదేళ్ల జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిరదన్నారు. నమ్మి ఒకసారి వైసీపీకి ఓటేస్తే రాష్ట్రం మూడు దశాబ్దాలు అభివృద్ధిలో వెనక్కిపోయిందని, మరోసారి ఓటేస్తే రాష్ట్రం పరిస్థితి ఏంటోనని భయపడుతున్నారని విమర్శించారు. రూ.13 లక్షల కోట్ల అప్పుల మూటను ప్రజల నెత్తిన గుదిబండలాగా తగిలించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డికే దక్కుతుందన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.10 లక్షల భారం మోపాడు. అమ్మఒడికి రూ.10 వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో రూ.లక్ష కొట్టేస్తున్నాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల్ని జబ్బులపాలు చేశాడు. అందులో 30 వేల మంది ప్రాణాలు తీశాడని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించాడు. నవరత్నాలు నవమోసాలయ్యాయని ధ్వజమెత్తారు. పాదయాత్ర, మేనిఫెస్టో లో 730 హామీలిచ్చి అందులో 85 శాతం అమలు చేయలేదని, ఇప్పుడు 99 శాతం హామీలు అమలు చేశానని పదేపదే అబద్దాలు చెబుతూ మరోసారి మోసగిస్తున్నాడని మండిపడ్డారు.

### అంధకారంలో రాష్ట్ర భవిష్యత్తు

జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఊసే లేకుండా పోయిందన్నారు. కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం అని కులాల కుంపట్లు, మత విద్వేషాలు, ప్రాంతాల మధ్య చిచ్చు రేపారని విమర్శించారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ సర్కార్ హామీ మారిచి ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారు. 2019లో మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు బిస్కెట్ ఇచ్చి జగన్ మాత్రం ఇంట్లో బంగారు బిస్కెట్లు పేర్చుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన రుణాలు, ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు తడిసి మోపెడై రాష్ట్ర భవిష్యత్తు అంధకారం లో పడిరదని అన్నారు.

### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అటకెక్కించాడు...

ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అన్నెపగా ప్రపుల్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇస్తే జగన్ ప్రభుత్వం అటకెక్కించిం దన్నారు. విశ్వసఘాతుకానికి జగన్ ట్రేడ్ మార్క్ అని చెప్పడానికి వివేకా హత్య, హామీల అమలుపై మాట తప్పడమే నిదర్శనమన్నారు. అమరావతే రాజధాని అని మూడు ముక్కలాట ఆడి దేశ వ్యాప్తంగా నవ్వుల పాలయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నుంచి బీజేపీ కోర్ కమిటీ మెంబర్ కీసర రాంబాబు, జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు కో కన్వీనర్ బొడ్డు మల్లికార్జునరావు, ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కల్లూరి శ్రీవాణి, తెలుగు దేశం పార్టీ నుంచి రాష్ట్ర గ్రీవెన్స్‌సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురా లు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ యానా ల గోపీచంద్, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాడిశ మురళీకృష్ణ, కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు తులసి బ్రహ్మ, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు తునికిపాటి శివవత్సవాయి, మండల అధ్యక్షుడు రేగండ్ల వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేయలేని యంత్రాంగం ఎందుకు?

- గత పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలి
- ఇంటి దగ్గరే పంపిణీ చేయాలి..లేకుంటే అకౌంట్లలో వేయాలి
- ఎయిమ్స్‌కు నీరివ్వలేని నేతలు మాపై విమర్శలా?
- ఏదిపడితే అది మాట్లాడితే కుదరదు...బొత్సా...
- బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం

**విజయవాడ, మహానాడు:**
బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పెన్షన్ల విషయంలో అధికారులు ముందు చూపుతో వ్యవహరించాలి. ఏప్రిల్‌లో పెన్షన్ విషయంలో అధికారుల అలసత్వం కనిపించింది. వైసీపీ నాయకులు మంచాలపై మోస్తూ రాజకీయ లబ్ధికి కుట్ర చేశారు. 30 మందికి పైగా చనిపో యారంటే అధికారులదే బాధ్యత. ఇంత జరిగినా చీఫ్ సెక్రటరీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మే మూడు వరకే పెన్షన్లు ఇస్తామని ఆయన అంటున్నారు. సచివాలయం సిబ్బందితో ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇవ్వాలి. పెన్షన్లకు డబ్బులు లేవంటారు.. మీ బంధువులకు బిల్లులు మంజూరు చేసుకుంటున్నారు. ఎవరెవరికి ఎంత బిల్లులు ఇచ్చారో మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. పెన్షన్ దారులను ఇబ్బంది పెట్టడమే చీఫ్ సెక్రటరీ ఉద్దేశమా? వాలంటీర్లు లేకుండా పెన్షన్ పంపిణీ చేయలేని యంత్రాంగం ఎందుకు? అని ప్రశ్నించారు. వాలంటీర్లు వైసీపీ కార్యకర్తలని సీఎంతో సహా అనేకమంది అంగీకరించారు. అధికార పార్టీకి అధికారులు కొమ్ము కాయడం మానుకోవాలని, ఒకటి నుంచి పింఛన్లు సచివాలయాల్లో ఇవ్వడం ఆపి ఇళ్లకే ఇవ్వాలని కోరారు. లక్షా 35 వేల మంది సిబ్బంది 64 లక్షల మందికి పింఛన్లు ఇవ్వలేమంటే అది మీ చేతకాని తనం కాదా? రేపు పెన్షన్ల కోసం వచ్చి ప్రాణాలు కోల్పోతే అది హత్యలుగా పరిగణి స్తాం. ముందురోజే డబ్బులు డ్రా చేసి ఇళ్లకు పంపాలి. బ్యాంకు అకౌంట్ ఉన్న వారికైనా వారి ఖాతాల్లో పెన్షన్ వేయాలని కోరారు. మిగిలిన వారికి ఇళ్లకే వెళ్లి ఇస్తే.. సిబ్బందికి శ్రమ కూడా తగ్గుతుందన్నారు. మంత్రి బొత్స పచ్చి




అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, కేంద్ర మంత్రి పీయూ ష్ గోయల్‌ను విమర్శించే అర్హత బొత్స సత్యనారాయణకు లేదన్నారు. రైల్వే జోన్ విషయంలో మాపై బురద జల్లుతున్నారని, ఎయిమ్స్‌కు వాటర్ ఇవ్వలేని వైసీపీ నేతలు మాపై విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. కేంద్ర ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా ఇవ్వలేదు. బొత్స గారు ఒకసారి వెనక్కి చూసుకుని మాట్లాడితే మంచిది..ఏది పడితే అది అంటే ప్రజలు మిమ్మల్ని నమ్మరని హితవుపలికారు. సమావేశంలో బీజేపీ అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ తదితరులు పాల్గొన్నారు.




జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, ఏప్రిల్ 2024




## కూటమి రాగానే అర్హులకు 2 సెంట్ల స్థలం ఇస్తాం

- ఇంటి నిర్మాణ బాధ్యత కూడా తీసుకుంటాం
- రైతన్నకు ఏటా రూ.20 వేలు సాయం
- బీసీ డిక్లరేషన్‌తో వారి జీవితాల్లో వెలుగులు
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా ఉంటాం
- లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్‌బాబు
- రొంపిచర్ల మండలంలో ఎన్నికల ప్రచారం



**నరసరావుపేట, మహానాడు:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అర్హులు అందరికీ రెండు సెంట్ల స్థలం ఇస్తుందని, అలాగే ఇంటి నిర్మాణ బాధ్యతను కూడా తీసుకుంటుందని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవ రాయలు, డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. రొంపిచర్ల మండలం మునమాక, విప్పర్లపల్లి, వడ్లమూడివారి పాలెం, సుబ్బయ్యపాలెం, తురుమేళ్ల, అన్నవరపాడు, ముత్తనపల్లి గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాధారితమైన పలనాడు ప్రాంతంలో రైతులకు మేలు జరిగేలా ప్రాజెక్టులు వరికిపూడిసెల, సాగర్ కుడి కాలువ స్థిరీకరణ చేస్తామని అన్నారు. రైతన్నలకు ఏటా 20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరు అయ్యాయని, కానీ పనులు చేసే కాంట్రాక్టర్ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, కూటమి రాగానే పనులు ముందుకు తీసుకెళ్లి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. బీసీ డిక్లరేష న్‌తో వారి జీవితాల్లో వెలుగులు తీసుకురాబోతున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు లబ్ధి చేకూర్చే పథకాలు ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.

## మేనిఫెస్టోతో మరోసారి జగన్ మోసం

- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, మహానాడు:** మరోసారి మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయలేవు ..మద్య నిషేధం చేయకుండా ఎలా ఓట్లు అడుగుతావని కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోపై ఆమె స్పందించారు. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టో అంటే ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పి హామీలు అమలుచేయలేదు. ఇప్పుడు నువ్వు పాత పథకాలను చూపిస్తూ తిరిగి మేనిఫెస్టో పేరుతో 2024లో ప్రజలను మోసం చేయాలను కుంటే నమ్మేస్థితిలో లేరన్నారు. వచ్చేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

## సుందరమ్మ స్కూల్‌ను అభివృద్ధి చేస్తాం

- సుజనాచౌదరి కుటుంబం హామీ
- కేఎల్‌రావు నగర్‌లో ఎన్నికల ప్రచారం



**విజయవాడ, మహానాడు:** కేఎల్‌రావు నగర్‌లోని సుందరమ్మ స్కూల్‌ను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసి వెయ్యి మంది విద్యార్థులు చదువుకునే విధంగా తీర్చిదిద్దుతామని బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారా యణ చౌదరి (సుజనా చౌదరి) కుటుంబీకులు తెలిపారు. కేఎల్‌రావు నగర్‌లో శనివారం సుజనా కుటుంబీకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా సుందరమ్మ స్కూల్‌ను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. స్కూల్‌ను అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అధ్వానంగా ఉన్న మార్కెట్‌ను ఆధునీకరిస్తామని చెప్పారు. టేనర్ పేట తదితర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కె.నాగమల్లేశ్వరరావు, నాగోతి రామారావు,బాయణహేరంబకుమార్, గౌరీశంకర్ పాల్గొన్నారు.

## చదలవాడతో టీడీపీ నేతల సమావేశం



**నరసరావుపేట, మహానాడు:** నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో శనివారం ముఖ్య నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాల పాటి శ్రీధర్, ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చదలవాడ అరవిందబాబును కలిశారు. ఎన్నికల ప్రణాళిక, ప్రచారం, భవిష్యత్తు అంశాలపై చర్చించారు. నరసరావుపేట గడ్డపై కూటమి జెండా ఎగరబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాలనలో జరిగిన మేలు కంటే కీడే ఎక్కువ జరిగిందని అరవింద బాబు పేర్కొన్నారు. ఓటమి భయంతో దేనికైనా తెగించేందుకు పార్టీ శ్రేణులను సిద్ధం చేశారని, దీనిని తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని కోరారు.



## సొంతగూటికి టీడీపీ రెబల్ ముద్రబోయిన

- నామినేషన్ ఉపసంహరణకు అంగీకారం

**నూజివీడు:** నూజివీడు టీడీపీ రెబల్‌గా నామినేషన్ వేసిన ముద్రబోయిన వెంకటేశ్వరరావు వెనక్కి తగ్గారు. ఆదివారం ఆయన తిరిగి టీడీపీలో చేరనున్నట్టు విశ్వసనీయ సమాచారం. పదేళ్లుగా నూజివీడు టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న ముద్రబోయిన స్థానంలో అదే సామాజిక వర్గాని కి చెందిన మాజీ మంత్రి కొలుసు పార్థసారథికి అధిష్ఠానం నూజివీడు టికెట్ కేటాయించింది. దీంతో అలకబూనిన ముద్రబోయిన టీడీపీకి రాజీనామా చేశారు. రెబల్‌గా నామినేషన్ వేశారు. అయితే నాయకుల చర్చల అనంతరం నామినేషన్ ఉపసంహరించుకుని తిరిగి టీడీపీలో చేరడానికి అంగీకరించినట్లు తెలిసింది.

## పాస్టర్లకు గౌరవ వేతనం, ఇళ్ల స్థలాలు ఇస్తాం

**దళితులకు 50 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం**

**మాచర్ల పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో లావు, జూలకంటి**



**మాచర్ల, మహానాడు :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తుందని, అర్హతను బట్టి ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేయిస్తామని నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. శనివా రం మాచర్ల పట్టణంలోని, నరిశెట్టి కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి పాస్టర్ల ఆత్మీ య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధికారంలోకి రాగానే మొదటి రెండు మూడు నెలల్లోనే సమావేశం నిర్వహించి పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించే కార్యక్రమం చేస్తామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో పార్లమెంట్ వ్యాప్తంగా ఎంపీ నిధులతో దళితులకు 50 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తామని చెప్పారు. అలాగే దళితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, గత ప్రభుత్వంలో రద్దయిన 27 పథకాలను పునరుద్ధరణ చేస్తామని వెల్లడిరచారు. టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాస్టర్లు పాల్గొన్నారు.



## జగన్ ప్రభుత్వ అవినీతిపై చర్చకు సిద్ధం

- పదేళ్ల ఎమ్మెల్యే..ఒక్క వీధిలో అయినా తిరిగారా?
- గుంటూరు నీటి కష్టాలు తీర్చలేకపోయారు
- తూర్పు నియోజకవర్గ పర్యటనలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు** గంజాయి సరఫరా చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. జగన్ ప్రభుత్వపు అవినీతిపై చర్చకు తాను సిద్ధమని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమసాని చంద్రశేఖర్ తెలిపా రు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. కార్యక్రమంలో భాగంగా 50, 51, 52, 53, 54, 55, 56 డివిజన్లలో నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలిసి పర్యటించారు. వస్త్ర, వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులను, ప్రజలను కలుసుకుంటూ ప్రచారం కొనసాగించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ జన ప్రభంజనాన్ని చూస్తుంటే టీడీపీ స్వీప్ చేస్తుందని స్పష్టమవుతుంది. రాజధానిని బాగు చేయమని కోరితే జగన్ గంజాయిని పెంచి పోషించారు. 2019కి ముందు జగన్ బ్రాండ్ల నాసిరకం మద్యం ఎక్కడ్కైనా కనిపించిందా? రాజధాని ఎక్స్‌ప్రెస్, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ గోల్డ్, పవర్ స్టార్ అంటూ ఎప్పుడూ వినని పేర్లతో మద్యం బ్రాండ్లు ప్రజలపైకి వదిలారు. ఎమ్మెల్యే బంధువులు బందిపోట్లు మాదిరిగా నియోజకవర్గాన్ని దోచుకున్నారు. జగన్ ప్రభుత్వపు అవినీతిపై నేను చర్చకు సిద్ధం, రావడానికి మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు. పదేళ్లుగా ఎప్పుడ్కైనా ఈ వీధుల్లో, సందుల్లో ఎమ్మెల్యే తిరిగారా? కృష్ణానది పక్కనే ఉన్నా, నీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నా గుంటూరుకు ఎందుకు నీరు అందించలేకపోతున్నారు? అని ప్రశ్నించారు. నా శక్తి మేరకు ప్రజలకు మేలు చేస్తానే తప్ప ఎవరి కష్టాన్ని దోచుకోవాల్సిన పని లేదన్నారు.

నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచకపోగా పేదల వ్యతిరేక ప్రభుత్వంగా మార్చిన నాయకుడు ఈ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ పర్యటనలో నియోజ కవర్గ జనసేన సమన్వయకర్త నేరెళ్ల సురేష్‌కుమార్, నగర టీడీపీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర వర్మ, 51వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి, ముస్లిం నాయకుడు సయ్యద్ ముజీబ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గుంటూరు టీడీపీలోకి వరస చేరికలు

- తూర్పులో వైసీపీకి నాయకుల గుడ్ బై
- పెమ్మసాని ఆధ్వర్యంలో 350 మంది చేరిక

**గుంటూరు, మహానాడు** గుంటూరులోని తూర్పు నియోజకవర్గం 6, 57 డివిజన్లలోని సుమారు 350 మంది వైసీపీ కార్యకర్తలు శనివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారిని ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. తూర్పు అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ ఆయన వెంట ఉన్నారు. టీడీపీ నాయకులు భరత్‌రెడ్డి, ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నంబూ రు సుభాని, రావి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోతో మోసగిస్తున్న వైసీపీని సాగనంపాలి

- మరోసారి జగన్‌కు బలికావొద్దు
- తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్

**గుంటూరు జిల్లా తెనాలి:** మేనిఫెస్టో పేరు చెప్పి ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధులవుతున్నారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, జనసేన తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మనోహర్ పట్టణంలోని 33, 34 వార్డుల్లో పర్యటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మీడియాతో మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసం ప్రజలను మోసం చేయడం కోసం ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టోను విడుదల చేశారని, రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి కోసం కాదని విమర్శించారు. గత మేనిఫెస్టోని ఏ మేరకు అమలు చేశారు సవివరంగా తెలపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. అన్ని రకాల పన్నుల భారాన్ని ప్రజలపై మోపి కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించడంలో విఫలమయ్యారని ధ్వజమె త్తారు. వార్డుల్లో పర్యటించినప్పుడు రక్షిత మంచినీటి సరఫరా రావడం లేదని ప్రజలు తమ దృష్టి తీసుకురావటం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 160 కోట్ల రూపాయలు పెట్టి రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, దానిని అమలు చేయకపోగా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144